




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :98 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 13 డిసెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 98 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE FRI13 DECEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## నాలెడ్జి సొసైటీ లక్ష్యానికి లోబడి విద్యావ్యవస్థలో మార్పులు రావాల్సి ఉంది

- మానవ వనరుల శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- అంతర్జాతీయ విద్యాసంస్థలకు దీటుగా కరిక్యులమ్ లో మార్పులు చేయాలని సూచన
- కలెక్టివ్ టీమ్ బిల్డింగ్ తో విద్యారంగ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని నిర్దేశం



**పెన్ పవర్ డెస్క్:**నాలెడ్జి సొసైటీ మన ప్రభుత్వ లక్ష్యం... ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. మానవ వనరుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాల ద్వారా అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు తేవాలి. ప్రైవేటు విద్యావ్యవస్థను తొక్కేయడం మన విధానం కాదు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యారంగాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ ధ్యేయం. రాబోయే రోజుల్లో నాలెడ్జి ఎకానమీలో తెలుగు విద్యార్థులు నెం.1గా నిలవాలి. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పేరెన్నికగన్న విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రత్యేక బృందాలను పంపి అక్కడ బోధన, అభ్యసన పద్ధతులపై అధ్యయనం చేయాలి. తదనుగుణంగా కరిక్యులమ్ లో మార్పులు చేసి, ఎన్ఐఆర్ఎఫ్, గ్లోబల్ ర్యాంకింగ్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలి. సివిల్ ఏవియేషన్, గ్రీన్ ఎనర్జీ, టూరిజం రంగాల్లో భవిష్యత్ అవకాశాలను అంచనావేసి ఆయా యూనివర్సిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి. స్కిల్స్, ఎంప్లాయ్ మెంట్ ను బ్యాలెన్స్ చేయాల్సి ఉంది. ఇందుకోసం అమరావతి రాజధానిలో ఏర్పాటుచేసే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో రాష్ట్రంలోని 5 జోన్లలోని స్కిల్ డెవలప్ మెంట్ సంస్థలను అనుసంధానిస్తాం. డిజిటల్ టీచింగ్, లెర్నింగ్ పై దృష్టి సారించాలి. సొసైటీ అవసరాలను బట్టి స్కిల్ అప్ గ్రేడేషన్ చేపట్టాలి. ఒకేషనల్ విద్యపై దృష్టిసారించాలి. పాఠశాలల్లో రేటింగ్ మెరుగుదలకు కలెక్టివ్ టీమ్ బిల్డింగ్ తో ర్యాంకింగ్స్ మెరుగుదలకు కృషిచేసి, విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులంతా కృషిచేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజ్ఞప్తిచేశారు.

## కేంద్రం స్పందించే వరకు విచారణ ఆపండి

### ప్రార్థనా స్థలాలపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం



**పెన్ పవర్ డెస్క్:** దేశంలోని ప్రార్థనా స్థలాల విచారణలపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ప్రార్థనా స్థలాల దర్యాప్తును నాలుగు వారాల పాటు ఆపేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం దిగువ కోర్టులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా, 1991 ప్రార్థనా స్థలాల చట్టంలోని కొన్ని నిబంధనలను సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు అయ్యాయి.

వివరాలు 2లో..

## ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు

- అమరావతిలో జిల్లా కలెక్టర్లతో సమావేశం
- హాజరైన మంత్రి నారా లోకేశ్
- జీరో డ్రాపవుట్స్, ఎన్ రోల్ మెంట్ పై దృష్టి సారించాలని వెల్లడి
- మధ్యాహ్న భోజనం, హాస్టల్ మెస్ నాణ్యతకు చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:**గత ఐదేళ్లలో విద్యారంగాన్ని పట్టించుకోలేదని, రాబోయే ఐదేళ్లలో మౌలిక సదుపాయాలు, ఫలితాలపై దృష్టిసారించి ఏపీ మోడల్ విద్యావ్యవస్థ రూపకల్పనకు అధికారులంతా నడుంబిగించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో మానవవనరుల శాఖపై సమీక్షలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్ మెంట్ పెరగాలని, జీరో డ్రాపవుట్స్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు

వివరాలు 2లో..

## వైసీపీ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు... కేక్ కట్ చేసిన జగన్



- మరికొన్ని రోజుల్లో క్రిస్మస్
- మేనత్తతో కలిసి సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగన్
- సందడిగా వైసీపీ ప్రధాన కార్యాలయం

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:** క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన క్రిస్మస్ పర్వది నం (డిసెంబరు 25) సమీపి స్తోంది. ఈ నేపథ్యం లో, తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో నేడు సెమీ క్రిస్మస్ వేడు కలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

## మాజీ సీఎం జగన్‌కు షాక్.. ఆ భూములు వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు!



- సరస్వతి పవర్ అసైన్డ్ భూములను వెనక్కి తీసుకుంటూ సర్కార్ నిర్ణయం
- మాచవరం మండలంలోని 17.69 ఎకరాల భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు ఉత్తర్వులు
- డిప్యూటీ సీఎం ఆదేశాలతో మాచవరానికి చెందిన సరస్వతి పవర్ అసైన్డ్ భూముల పరిశీలన
- రెవన్యూ అధికారుల నివేదిక అనంతరం కూటమి ప్రభుత్వం తాజా నిర్ణయం

వివరాలు 2లో..

## వైసీపీలో మరో వికెట్ డౌన్.. మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ రాజీనామా

- ఉదయం పార్టీకి రాజీనామా చేసిన అవంతి శ్రీనివాస్
- కాసేపటికే రాజీనామా చేసినట్టు ప్రకటించిన గ్రంధి శ్రీనివాస్
- రాజీనామా లేఖను జగన్ కు పంపించిన మాజీ ఎమ్మెల్యే



**పెన్ పవర్ డెస్క్:**అధికారాన్ని కోల్పోయిన వైసీపీకి భారీ షాకులు తగులుతున్నాయి. ఆ పార్టీకి మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ ఈరోజు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అవంతి రాజీనామా చేసిన కాసేపటికే మరో కీలక నేత పార్టీని వీడారు. భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వైసీపీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు పార్టీ పదవులకు రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధినేత

వివరాలు 2లో..

## ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్.. 12 మంది మావోయిస్టులు మృతి

- అబూజ్ మడ్ అటవీప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్
- భద్రతా బలగాలకు ఎదురుపడిన నక్సల్స్
- మావోయిస్టులకు మరోసారి తీవ్ర నష్టం
- కొనసాగుతున్న యాంటీ నక్సల్ ఆపరేషన్



**పెన్ పవర్ డెస్క్:**ఛత్తీస్ గడ్ లో మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది, అబూజ్‌మడ్ అవీప్రాంతంలో పోలీసులకు.. మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్ గడ్ లో మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. అబూజ్‌మడ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. భారీగా ఆయుధాలను, విప్లవసాహిత్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని సమాచారం. వరస దెబ్బలు... మావోయిస్టులకు ఇటీవల వరస దెబ్బలు తగులుతున్నాయి. ఇటీవల కాలంలో వరస ఎన్ కౌంటర్ లు జరుగుతున్నాయి. మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతాదళాలు పెద్దయెత్తున గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ నేపథ్యంలోనే ఎన్ కౌంటర్ జరిగింది. మావోయిస్టులు కూడా ఎదురు కాల్పులకు పాల్పడ్డారు. పక్కా సమాచారంతో కూబింగ్ నిర్వహిస్తున్న

వివరాలు 2లో..

## మేం మళ్లీ వస్తే.. మహిళలకు నెలకు రూ.2,100 ఇస్తాం

- మళ్లీ గెలిపిస్తే ప్రతి మహిళకు నెలకు రూ.2,100 ఇస్తాం: కేజ్రీవాల్ హామీ
- సీఎం అతిశీతో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేజ్రీవాల్
- రూ.2,100 మహిళ ఖాతాలోకి నేరుగా జమ చేస్తామని వెల్లడి
- కొందరు మహిళల అభ్యర్థన మేరకు ఈ హామీ ఇచ్చినట్టు వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవిందవ్ కేజ్రీవాల్ ఢిల్లీ మహిళలకు బంపర్ ఆఫర్ ఇచ్చారు. మహిళా సమ్మాన్ యోజనకు ఢిల్లీ ప్రభుత్వం కేబినెట్ ఆమోదం తెలి పింది. ఈ పథకం కింద గురువారం ( డిసెంబర్ 12) నుంచి దేశరాజధానిలోని మహిళలకు నెలకు రూ.1000 ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో పాటు మరో బంపర్ ఆఫర్ కూడా ఇచ్చారు. ఢిల్లీలో ఆప్ తిరిగి అధికారంలోకి వస్తే .. మహిళా సమ్మాన్ యోజన కింద వెయ్యికి బదులుగా రూ. 2వేలు ఇస్తామని

వివరాలు 2లో..

## ఎవరి కోరిక సామీ: ప్రశాంత్ కిషోర్‌తో అల్లు అర్జున్ భేటీ..!?



పొలిటికల్ ఎంట్రీ ఇస్తారా..?

ముందు సోషల్ సర్వీస్ చేయాలన్న ప్రశాంత్ కిషోర్

సినీ, రాజకీయ వర్గాల్లో చర్చ

వివరాలు 2లో..

## వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లుకు కేంద్ర కేబినెట్ అమోదం




- మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం
- జమిలికి ఆమోదముద్ర వేసిన కేబినెట్
- ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం

**పెన్ పవర్ డెస్క్:** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకున్నది. ఒకే దేశం.. ఒకే ఎన్నికలు.. అదే వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లు విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఎన్నికల్లో సంస్కరణలు తీసుకు వచ్చే ఉద్దేశంతో.. పార్లమెంట్, దేశంలోని అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే సారి ఎన్నికలు నిర్వహించాలనే లక్ష్యంతో ఈ బిల్లు తీసుకొచ్చింది. ఈ బిల్లుకు 2024, డిసెంబర్ 12వ తేదీ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర కేబినెట్ ఆమోదం పొందిన వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లును.. ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఉపరాష్ట్రపతిపై అవిశ్వాసమా

రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సభలో అత్యంత పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఇండియా కూటమి పార్టీలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజ్యసభ ఛైర్మన్‌గా వ్యవహరించే ఉపరాష్ట్రపతిపై ఈ విధంగా అవిశ్వాసాన్ని ప్రకటించడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి. ఈ తీర్మానం నెగ్గడానికి కావలసిన బలం విపక్షాలకు లేకపోయినా, పార్లమెంట్ విలువలను కాపాడడానికి, రాజ్యాంగ పరిరక్షణ, సభ్యుల హక్కుల కోసం ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (ఇన్‌ఛార్జి కమ్యూనికేషన్స్) జైరాం రమేశ్ అభిప్రాయాన్ని వెలిబుచ్చడం ఈ సందర్భంగా గమనించవలసి ఉంది. ఇది వ్యక్తులకు వ్యతిరేకంగా కాదని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటమని ఇండియా కూటమి నేతలు స్పష్టం చేస్తున్నారు. ఈ నిర్ణయం బాధాకరమే అయినా పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అవిశ్వాసం పెట్టినట్టు ఇండియా కూటమి పేర్కొంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67 (బి) ప్రకారం కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ (రాజ్యసభ) తీర్మానం ద్వారా ఉపరాష్ట్రపతిని పదవి నుంచి తొలగించవచ్చు. అయితే తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు సభలోని సభ్యుల్లో మెజారిటీ ఆమోదించాల్సి ఉంటుంది. తీర్మానాన్ని ప్రతిపాదించడానికి కనీసం 50 మంది సభ్యులైనా ఉండాలి. అయితే ఇండియా బ్లాక్‌కు చెందిన 60 మందికి పైగా సభ్యులు ఈ తీర్మానంపై సంతకాలు చేశారు. సంతకాలు చేసిన వారిలో రాష్ట్రీయ జనతాదళ్, తృణమూల్ కాంగ్రెస్, సిపిఐ, జార్ఖండ్ ముక్తి మోర్చా, ఆమ్‌ఆద్మీ పార్టీ, డిఎంకె పార్టీలకు చెందిన ఎంపిలు ఉన్నారు. అయితే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, ఇతర పార్టీల ఫ్లోర్ లీడర్లు తీర్మానంపై సంతకాలు చేయలేదు. ఉపరాష్ట్రపతికి వ్యతిరేకంగా తీర్మానం ప్రతిపాదించడానికి ఈ ఏడాది ఆగస్టులో కూడా ప్రతిపక్షాలు ప్రయత్నించాయి. ఈ తీర్మానం రాజ్యసభతో పాటు లోక్‌సభలో కూడా ఆమోదం పొందవలసి ఉంటుంది. ఈ మేరకు ఉభయసభల్లో మెజారిటీని సాధించడం చాలా కీలకం. సాధారణంగా ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయినప్పుడు, దాని పాలనా సామర్థ్యాన్ని సవాల్ చేయడానికి ప్రతిపక్షాలకు రాజ్యాంగం కల్పించిన హక్కే అవిశ్వాస తీర్మానం. అవిశ్వాస తీర్మానం నెగ్గితే ప్రభుత్వం దిగిపోవాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ప్రభుత్వంపై అవిశ్వాసం కాదు, రాజ్యసభ ఛైర్మన్ అయిన ఉపరాష్ట్రపతి పక్షపాత వైఖరిపైన అవిశ్వాసం. మనదేశంలో సాధారణంగా లోక్‌సభలోనే ప్రభుత్వంపై లేదా ప్రధాన మంత్రి పైన లేదా కేబినెట్ మంత్రుల పైనా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం చూస్తుంటాం. అవిశ్వాస తీర్మానానికి సభ్యులు మద్దతు ఇచ్చిన తరువాత స్పీకర్ సెలవు మంజూరు చేయవచ్చు. రాజ్యసభలో ఎన్‌డీఏకి పూర్తి మెజారిటీ ఉందని.. ఈ తీర్మానాన్ని తిరస్కరించడం ఖాయమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు వ్యాఖ్యానించారు. 'రాజ్యసభ ఛైర్మన్ మనకు మార్గదర్శి. సభ సజావుగా నడిచేందుకు ఆయన చెప్పేది అందరూ వినాలి. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎల్లప్పుడూ ఛైర్మన్‌ను అవమానిస్తుంటాయి' అని ధ్వజమెత్తారు. విపక్షాలకు రాజ్యాంగ నియమాలు తెలియవని.. ఉపరాష్ట్రపతిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టరాదని బీజేపీ ఎంపీ దినేశ్ శర్మ అన్నారు. 67(బీ) అధికరణ ప్రకారం అభిశంసన తీర్మానం మాత్రమే ప్రవేశపెట్టాలని చెప్పారు. ధన్‌ఖడ్‌పై ఒత్తిడి తేవడానికి విపక్షం ప్రయత్నిస్తోందన్నారు. టీఎంసీ ఎంపీ సాగరిక ఘోష్ మాట్లాడుతూ.. ఈ తీర్మానం ఆమోదానికి తగిన సంఖ్యాబలం తమకు లేదని.. కానీ ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కోసం పోరాడేందుకు బలమైన సందేశంగా పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏ వ్యక్తిపైనా తమకు ఎలాంటి వ్యతిరేకతా లేదన్నారు. లోక్‌సభలోని నిబంధనలు ప్రకారం 16వ ఎడిషన్‌లోని రూల్ 198 లోని సబ్‌రూల్ (2). (3) కింద తీర్మానంపై చర్చ కోసం ఒకటి రెండు రోజులు కేటాయిస్తుంటారు. ఆ తరువాత దీనిపై ఓటింగ్‌లో తీర్మానానికి అనుకూలంగా మెజారిటీ సభ్యులు ఓటు వేస్తే అది ఆమోదం పొందుతుంది. మనదేశంలో ఈ అవిశ్వాస తీర్మానాలు ఎక్కువగా ప్రధాన మంత్రులపైనే జరిగాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు లోక్‌సభలో 27 అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టారు. కానీ వీటిలో ఏ ఒక్కటీ నెగ్గలేదు. అయితే 1979 జులైలో మొరార్జీదేశాయ్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా, దానిపై ఓటింగ్ జరగకముందే ఆయన ప్రధాని పదవికి రాజీనామా చేశారు. అయితే అధికారంలో ఉన్న ప్రభుత్వంపై సభలో ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానాలు మాత్రం మూడు సార్లు ఓడిపోయి ప్రభుత్వాలు పడిపోయాయి. భారత ప్రధానుల్లో ఇందిరాగాంధీ ఎక్కువ అవిశ్వాస తీర్మానాలను 15 వరకు ఎదుర్కొన్నారు. ఇందిరాగాంధీపై తొలి అవిశ్వాసాన్ని 1966లో ఆమె అధికారంలోకి రాగానే కమ్యూనిస్టు నేత హీరేంద్రనాథ్ ముఖర్జీ ప్రవేశపెట్టారు. కేవలం 61 మంది ఎంపిలే మద్దతు ఇవ్వగా, 270 మంది వ్యతిరేకించారు. 1966లోనే ఆమెపై రెండో అవిశ్వాసం వచ్చింది. తరువాత 1967, 1968( రెండు సార్లు), 1969, 1970, 1973, 1974 (రెండు సార్లు ), 1975 (రెండు సార్లు రెండోసారి ఎమర్జెన్సీ విధింపునకు కేవలం నెల రోజుల ముందు) 1976, 1978, 1981 (రెండు సార్లు), 1982 లో ఇందిరపై అవిశ్వాస తీర్మానాలు వచ్చాయి. 1976లో ఇందిర ప్రభుత్వంపై బిజెపి అగ్రనేత వాజ్‌పేయ్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినా, కేవలం 162 మంది మాత్రమే మద్దతు ఇచ్చారు. 257 మంది వ్యతిరేకించడంతో తీర్మానం వీగిపోయింది. స్వతంత్ర భారత చరిత్రలో మొట్టమొదటిసారి చైనా భారత యుద్ధం జరిగిన తరువాత 1963లో అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జెబి కృపలానీ లోక్‌సభలో మొట్టమొదటిసారి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. నెహ్రూ మాదిరిగానే రాజీవ్ గాంధీ, విపి సింగ్, హెచ్‌డి దేవగౌడ, అటల్ బిహారీ వాజ్‌పేయ్, మన్మోహన్ సింగ్ ఒక్కొక్కసారి మాత్రమే అవిశ్వాస తీర్మానాలను ఎదుర్కొన్నారు. దేశ చరిత్రలో 2023 ఆగస్టు వరకు 31 అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టినట్టు రికార్డయింది. అప్పటి ప్రధానులు లాల్‌బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు మూడేసి సార్లు, మొరార్జీ దేశాయ్, నరేంద్ర మోడీ రెండేసి సార్లు అవిశ్వాసాన్ని ఎదుర్కొన్నారు. 1999 ఏప్రిల్‌లో అప్పటి ప్రధాని వాజ్‌పేయ్ ఒకే ఒక్క ఓటు (269–270) తేడాతో అవిశ్వాస తీర్మానంలో ఓడిపోవలసి వచ్చింది. విపిసింగ్, హెచ్‌డి దేవెగౌడ కూడా అవిశ్వాసం తీర్మానంలో నెగ్గుకు రాలేకపోయారు. 2018, 2023లో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెండు సార్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినా బయటపడగలిగారు.

# కేంద్రం స్పందించే వరకు విచారణ ఆపండి

- మొదటి పేజి తరువాయి

ఈ పిటిషన్లపై గురువారం (డిసెంబర్ 12) ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ కెవి విశ్వనాథన్, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ప్రత్యేక బెంచ్ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. 1991 ప్రార్థనా స్థలాల చట్టంలోని కొన్ని నిబంధనలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ ప్రారంభించినందున.. దేశంలోని మసీదులతో సహా ప్రార్థనా స్థలాలపై కొనసాగుతున్న సర్వేలను నిలిపివేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. అలాగే, దేశంలోని వివిధ కోర్టుల్లో ప్రార్థనా స్థలాల వివాదాలకు సంబంధించిన పిటిషన్లపై జరుగుతోన్న విచారణలను కూడా ఆపేయాలని దిగువ కోర్టులను సుప్రీం ఆదేశించింది. దీంతో పాటుగా విచారణ పూర్తి అయిన పిటిషన్లపై తుది తీర్పును వెలువరించవద్దని సూచించింది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఈ ఉత్తర్వుల్లో అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది సుప్రీం కోర్టు. ప్రార్థనా స్థలాల అంశంపై రిప్లై ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి నాలుగు వారాల సమయం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం తన స్పందనను తెలిపే వరకు ఈ అంశంపై నిర్ణయం తీసుకోలేమని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. కాగా, ఇటీవల దేశంలో ప్రార్థనా స్థలాల వివాదాలు పెరిగిపోతున్నాయి. జ్ఞానవాపీ మసీదు, షాహీ ఈద్గా, సంభాల్ మసీదు వ్యవహారం దేశంలో ఎంత దూమారం రేపింది తెలిసిందే. ఈ మసీదుల కింద గతంలో హిందు దేవాలయాలు ఉన్నాయని.. తిరిగి అక్కడ ఆలయాలు నిర్మించాలని కోరుతూ పలువురు హిందువులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించిన కోర్టులు.. మసీదుల్లో సర్వే చేయాలని ఆదేశించాయి. మసీదుల దగ్గర సర్వే సమయంలో పలు చోట్ల మత ఘర్షణలు చెలరేగాయి. సంభాల్ మసీదు వద్ద అధికారులు సర్వేకు వెళ్లగా అక్కడ అల్లర్లు జరిగి ప్రాణ నష్టం చోటు చేసుకుంది. దీంతో 1991 ప్రార్థనా స్థలాల చట్టాలకు విరుద్ధంగా దిగువ కోర్టులు ఆదేశాలు ఇచ్చాయని పలువురు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలోనే సుప్రీం కోర్టు పై ఆదేశాలను జారీ చేసింది.

# మాజీ సీఎం జగన్‌కు షాక్.. ఆ భూములు వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు!

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు కూటమి ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చింది. సరస్వతి పవర్ అసైన్డ్ భూములను వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. మాచవరం మండలంలోని 17.69 ఎకరాల భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది.

**అసలేం జరిగిందంటే..**

ఇటీవల వైఎస్ జగన్, ఆయన సోదరి షర్మిల, తల్లి విజయమ్మ ఆస్తుల వివాదం కోర్టుకు చేరింది. దాంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు అధికారులు జగన్ తాలూకు మాచవరానికి చెందిన సరస్వతి పవర్ అసైన్డ్ భూములను పరిశీలించారు. ఈ సంస్థకు చెందిన భూములపై ఆరా తీయాల్సిందిగా అధికారులను పవన్ ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు అధికారులు ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ రికార్డులను అధికారులు చెక్ చేశారు.

మాచవరం ఎంఆర్ఓ క్షమారాణి, వీఆర్ఓ అఖిల్, ఆర్ఐ కోటేశ్వరరావు, సర్వేయర్ సాల్మన్ రాజు, దాచేపల్లి అటవీశాఖ డిప్యూటీ రేంజ్

అధికారి కే విజయలక్ష్మీ, బీట్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, మనోజ్.. సరస్వతి సిమెంట్, పవర్ భూములను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. ఆ నివేదిక ఆధారంగా మాచవరం మండలంలోని 17.69 ఎకరాల భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.

# వైసీపీ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు... కేక్ కట్ చేసిన జగన్

- మొదటి పేజి తరువాయి

జగన్, ఆయన మేనత్త వైఎస్ విమలమ్మ, ఇతర వైసీపీ నేతలు, క్రైస్తవ మతపెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ తన మేనత్తతో కలిసి కేక్ కట్ చేశారు. పలువురికి ఆయన శాలువాలు కప్పి సన్మానించారు. దీనికి సంబంధించిన వీడియోను వైసీపీ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది.

# ఎవరి కోరిక సామీ: ప్రశాంత్ కిషోర్‌తో అల్లు అర్జున్ భేటీ..!?

**పెన్ పవర్ డెస్క్:** రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తో ప్రముఖ హీరో అల్లు అర్జున్ రహస్యంగా భేటీ అయినట్టు తెలుస్తోంది. దీంతో ఆయన రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారా..? అన్న చర్చ మొదలైంది. ఏపీ ఎన్నికల సమయంలో నంద్యాల వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రారెడ్డి తరఫున ఆయన ప్రచారం చేశారు. శిల్పా రవిచంద్ర బన్నీకి మిత్రుడు. ఈ నేపథ్యంలో బన్నీ తన సతీమణి స్నేహారెడ్డితో కలిసి వెళ్లి ప్రచారం చేశారు. దీనిపై మెగా ఫ్యామిలీ భగ్గుమంది. ఆ తర్వాత రెండు ఫ్యామిలీల మధ్య దూరం పెరిగింది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బన్నీపై ట్రోల్స్ పెరిగాయి. ఒక దశలో పుష్ప%–%2 విడుదలపైనా అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. తర్వాత పుష్ప%–%2 రికార్డుల మోత మోగిస్తోంది. ఈ క్రమంలో అల్లు అర్జున్ నార్త్ లోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇదే తరుణంలో ఆయన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తో భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని పీకే బన్నీకి సూచించినట్టుగా తెలుస్తోంది.

# ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్.. 12 మంది మావోయిస్టులు మృతి

- మొదటి పేజి తరువాయి

భద్రతా దళాలకు... మావోయిస్టులు ఎదరుపడ్డారు. దీంతో రెండు వర్గాలు కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది.

అబూజ్ మడ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేస్తుండగా, మావోలు కాల్పులు జరిపారు. భద్రతా బలగాలు కూడా దీటుగా స్పందించి ఎదురు కాల్పులతో బదులిచ్చాయి. ఈ కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు.

అబూజ్ మఢ్ దట్టమైన అడవిలోని ఒక కొండ ప్రాంతం. ఇది నారాయణపూర్, బీజాపూర్, దంతెవాడ జిల్లాల పరిధిలో విస్తరించి ఉంది. భౌగోళికంగా మావోయిస్ట్ లకు అత్యంత అనుకూలమైన ప్రాంతం. ఇక్కడికి చేరుకోవడం అత్యంత క్లిష్టతరం.

ఈ ప్రాంతాన్ని మావోయిస్టుల కార్యకలాపాలకు కేంద్రంగా పరిగణిస్తారు. ఛత్తీస్ గఢ్ కేంద్రంగా మావోయిస్ట్ ల ఏరివేత కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రారంభించారు. మావోల జాడపై సమాచారం తెలిసిన వెంటనే సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టి, ఎన్ కౌంటర్ లు చేపడ్తున్నారు. ఈ ఆపరేషన్ లో ఇప్పటికే చాలామంది మావోలు మృతి చెందారు

# ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు

- మొదటి పేజి తరువాయి

పొంతన ఉండటం లేదు. పారదర్శకమైన విధానాలతో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలి. మౌలిక సదుపాయాలు, ఎకడమిక్ పెర్ఫార్మెన్స్ ను పొందుపరుస్తూ జిల్లాలవారీగా ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డులను అందజేస్తున్నాం. రాబోయే వంద రోజుల యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా అధికారులు దృష్టి సారించాలి.

ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు చిన్నారులకు అందించే మధ్యాహ్న భోజనంపై దృష్టి సారించాలి. పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందజేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం లోకల్ మెనూతో మధ్యాహ్న భోజనం అందించే వెసులుబాటును కలెక్టర్లకు కల్పించాం. ఉన్నత విద్యలో కూడా హాస్టల్, భోజన సౌకర్యాలపై దృష్టిపెట్టాలి.

ఇటీవల కాలంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, కనీస మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. ఇందుకోసం ప్రతివారం విద్యార్థులనుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునే విధానాన్ని చేపట్టాం. ఫీడ్ బ్యాక్ ఆధారంగా మెస్, సౌకర్యాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలి.

పాఠశాలలు, కళాశాలల్లో మత్తుపదార్థాల నివారణకు డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నాం. అన్ని స్కూళ్లు, కాలేజీల్లో ఈగల్ టీమ్స్, క్లబ్స్ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలి. కేజీ టు పీజీ కరిక్యులమ్ ప్రక్షాళనను చర్యలు చేపడుతున్నాం. అపార్ ఐడీ విషయంలో కొన్ని సమస్యలు తలెత్తాయి. దీనివల్ల తల్లిదండ్రులు ఇబ్బంది పడ్డారు. సాంకేతిక సమస్యలు అధిగమించి పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులంతా కృషిచేయాలి" అని మంత్రి లోకేశ్ కోరారు.

# వైసీపీలో మరో వికెట్ డౌన్.. మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ రాజీనామా

- మొదటి పేజి తరువాయి

జగన్ కు పంపించారు. కీలక నేతలు వరుసగా పార్టీని వీడుతుండటంతో వైసీపీ శ్రేణులు ఆందోళనకు గురవుతున్నాయి.

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను ఓడించిన ఘనత గ్రంధి శ్రీనివాస్ కు ఉంది. 2019 ఎన్నికల్లో భీమవరం నుంచి పోటీ చేసిన పవన్ పై ఆయన విజయం సాధించారు. తద్వారా పార్టీలో జెయింట్ కిల్లర్ గా గుర్తింపు పొందారు. గత ఎన్నికల్లో జనసేన అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు చేతిలో ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ, అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. గ్రంధి శ్రీనివాస్ ఏ పార్టీలో చేరుతారనే విషయంపై ఇంకా క్లారిటీ రాలేదు.

# మేం మళ్లీ వస్తే.. మహిళలకు నెలకు రూ.2,100 ఇస్తాం

- మొదటి పేజి తరువాయి

ప్రకటించారు. వచ్చే ఏడాది ( 2025) ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుత ప్రభుత్వ కాలం ఫిబ్రవరి 23, 2025తో ముగుస్తుంది. ఇంకా తేదీ ప్రకటించక పోయి నప్పటికీ కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఇచ్చిన మాట ప్రకారం ఢిల్లీ మహిళలకు మహిళా సమ్మాన్ యోజన పథకం కింద రూ.1000 ప్రకటించారు. మహిళలు రిజిస్టర్ చేయించుకొని లబ్ది పొందాలని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ చెప్పారు.

ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలో %ూూ్రా% రెండుసార్లు అధికారం చేపట్టింది.. మూడోసారి కూడా అధికారాన్నినిలబెట్టుకోవాలని ప్రయత్నాలు ప్రారంభించింది. 70 మంది సభ్యులున్న అసెంబ్లీలో ఆప్ 2015లో 67 సీట్లు, 2020లో 63 సీట్లు గెలుచుకుంది.

# వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లుకు కేంద్ర కేబినెట్ అమోదం

- మొదటి పేజి తరువాయి

పార్లమెంట్ సమావేశాల్లోని సభలో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది కేంద్ర ప్రభుత్వం. ఇందుకు అనుగుణంగా కేబినెట్ ఆమోదం పొందింది. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందితే.. ఆ తర్వాత రాష్ట్రపతి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ బిల్లు అమల్లోకి వస్తే మాత్రం.. దేశంలో లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారు. ఆ తర్వాత 100 రోజుల్లో అంటే.. 3 నెలల్లో దేశం మొత్తం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అదే విధంగా ఉమ్మడి ఓటర్ల జాబితా, ఓటర్ ఐడీ వ్యవస్థను కూడా రూపొందించాలని కమిటీ సిఫార్సు చేసింది. ఈ సూచనలు అమలు చేయాలంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 18లో సవరణలు చేయాల్సి ఉంటుంది. ఈ దిశగానూ కేంద్రం వడివడిగా అడుగులు వేస్తుంది. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తర్వాత.. అందుకు కావాల్సిన ఏర్పాట్లపై దృష్టి పెట్టనుంది కేంద్ర ప్రభుత్వం.

# ఆరు నెలలు పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం... పబ్లిసిటీ కంటే రియాలిటీకే ప్రాధాన్యమన్న లోకేశ్




ఏపీలో జూన్ 12న కూటమి ప్రభుత్వం కొలువుదీరిన సంగతి తెలిసిందే. కూటమి అధికారంలోకి వచ్చి ఆర్నెల్లయిన సందర్భంగా రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఓ ప్రకటన విడుదల చేశారు. "రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయ్యింది. గత ఐదేళ్లలో ధ్వంసమైన రాష్ట్రం, అస్తవ్యస్తమైన వ్యవస్థలు, అప్పులు వారసత్వంగా వచ్చాయి. అయితే... సంక్షోభాలను అవకాశాలుగా తీసుకొని సంక్షేమంగా మలిచే చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తోంది. పిచ్చిపిచ్చి రంగులు ఉండవు... మా బొమ్మలు కనిపించవు... పబ్లిసిటీ కంటే రియాలిటీకే మా ప్రాధాన్యం. 'రాష్ట్రమే ఫస్ట్... ప్రజలే ఫైనల్' అనే నినాదం కూటమి ప్రభుత్వ విధానంగా అమలు చేస్తూ ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. అందరి సహకారంతో స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింపజేస్తాం" అని నారా లోకేశ్ స్పష్టం చేశారు.

పెన్ పవర్
ప్రకాశం

## ప్రధానిని కలిసి ఎంపీ వేమిరెడ్డి దంపతులు




**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు డిసెంబర్ 12**

దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఢిల్లీలో ప్రధానమంత్రి కార్యాలయానికి వెళ్లిన ఎంపీ వేమిరెడ్డి దంపతులు.. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ని శాలువాతో సత్కరించారు. అనంతరం పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేకంగా పలకరించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మోడీ కి వేమిరెడ్డి దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. నరేంద్ర మోడీ సారధ్యంలో దేశం మరింత పురోగమిస్తుందని వారు పేర్కొన్నారు. దేశాన్ని అగ్రపథాన నిలుపుతున్న ప్రధాని నరేంద్ర మోడీని కలవడంపై వేమిరెడ్డి దంపతులు సంతోషం వ్యక్తం చేశారు.

## చిన్నగంజాం "తీరం" ఓడల తయారీకి అనుకూలం



**గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ ఏర్పాటుకు అనువైన తీరం**
**అందుబాటులో ఆక్వా,ఉప్పు, గ్రానైట్, భారీ పరిశ్రమలు**
**పరిశ్రమల నిర్మాణానికి అద్భుత అవకాశాలు**
**భౌగోళిక, సహజ,మానవ వనరులకు పుష్కలంగా అవకాశం**
**కేంద్ర ఓడరేవులు షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ కు ఎమ్మెల్యే ఏలూరి లేఖ**
**కేంద్ర మంత్రికి ఎమ్మెల్యే ఏలూరి లేఖను అందజేసిన మారిటైం బోర్డ్ చైర్మన్**
**దామచర్ల సత్యకు ఎమ్మెల్యే ఏలూరి ధన్యవాదాలు**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 12**

ఆంధ్రప్రదేశ్ పర్చూరు నియోజకవర్గంలోని చిన్నగంజాం మండలం, మోటుపల్లి–పెద్దగంజాం సువిశాల సముద్ర తీర ప్రాంతంలో ఓడల తయారీ పరిశ్రమ, గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్మించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కేంద్ర ఓడరేవులు షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ కు లేఖ రాశారు. ఈ లేఖను గురువారం ఢిల్లీలో కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ కు మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అందజేశారు. ఈ లేఖలో చిన్నగంజాం పరిధిలోని మోటుపల్లి – పెద్దగంజాం సముద్ర తీర ప్రాంతం ఓడల తయారీ పరిశ్రమకు, గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్మాణ యూనిట్ అనువైన ప్రాంతంగా ఉందని చెప్పారు. భౌగోళికంగా అనువైన ప్రాంతమని, ఇక్కడ సహజ వనరులు,చదువుకున్న యువత,మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. మెరుగైన రవాణా వ్యవస్థ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర రాజధానులకు దగ్గరలో ఈ ప్రాంతం ఉందన్నారు. ఇక్కడ బ్రిటిష్ కాలంలో పోర్టు కూడా ఉందని, ఇక్కడి నుంచి జల రవాణా ద్వారా సుగంధ ద్రవ్యాలు రవాణాకు పెట్టింది పేరుగా చరిత్రలో నిలిచిందన్నారు. ప్రధానంగా ఇక్కడ రొంపేరు కాలువ ద్వారా నీరు సముద్రంలో కలుస్తుందని,సముద్ర రవాణాకు మంచి వాతావరణం ఉందన్నారు. మోటుపల్లి – పెద్దగంజాం సముద్ర తీర ప్రాంతం చిన్నగంజాం మండల కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. అలాగే నేషనల్ హైవే 216 కి అతి సమీపం,నేషనల్ హైవే–16 (చెన్నై–కోల్‌కతా కారిడార్) కు దగ్గరగా ఉందన్నారు. సముద్ర తీర ప్రాంతానికి రైల్వే లైన్ 7 కి.మీ దూరంలో ఉందని లేఖలో ప్రస్తావించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి, తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి,తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు,ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి (120 కి.మీ) దగ్గరలో ఉందన్నారు.ఎంతో చారిత్రాత్మకమైన జల రవాణా మార్గం బకింగ్ హామ్ కెనాల్ (2 కిలో మీటర్లు)కూత వేట దూరంలో ఉందని,గతంలో ఈ కాలువ ద్వారా ప్రపంచ దేశాలకు జల రవాణా జరిగిందని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు అతి సమీపంలో అన్ని అంశాలలో అనుకూలమైన సముద్ర తీర ప్రాంతం ఇదే కావడం గమనార్హం అన్నారు.బాపట్ల జిల్లా కేంద్రానికి, ప్రకాశం జిల్లా కేంద్రానికి రెండు జిల్లా కేంద్రాలకు అతి సమీపంలో ఈ ప్రాంతం ఉందని లేఖలో వివరించారు. బకింగ్గామ్ కాలువ వలన దేశీయ జలమార్గాల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని,దేశ, అంతర్జాతీయ రవాణా వ్యవస్థ ద్వారా దక్షిణాసియా, చైనా మరియు మధ్య తూర్పు దేశాలకు సరుకు రవాణా చేయడానికి అనువుగా ఉంటుందని తెలిపారు.ఇక్కడ సముద్ర మట్టం లోతు, స్థిరమైన ఇసుక, అనుకూలమైన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయన్నారు.ఆక్వా సాగుకు బాపట్ల జిల్లా పెట్టింది పేరని, రొయ్యల సాగు,ఉప్పు సాగుకు ఆశాజనకంగా ఉందని దేశ విదేశాలకు ఎగుమతులకు ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుతో అనుకూలమన్నారు. పోర్టు అభివృద్ధి జరిగితే ఇక్కడ ప్రసిద్ధిగాంచిన గ్రానైట్ ఉత్పత్తులు ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. మోటుపల్లి పెద్దగంజం ప్రాంతం ఓడలు తయారీ పరిశ్రమకు అన్ని సహజ వనరులు పుష్కలమని, ఇన్ని అనుకూలతల ఉన్న మోటుపల్లి పెద్దగంజాం సముద్ర తీర ప్రాంతాన్ని ప్రత్యేక బృందం ద్వారా పరిశీలించి , ఇక్కడ ఓడల తయారీ పరిశ్రమ పోర్టు నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి కృషి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. ఈ రెండు పరిశ్రమలు ఏర్పాటు చేస్తే రాష్ట్రానికి దేశానికి తలమానికంగా నిలుస్తుందని ప్రాచీన చరిత్రకు జీవం పోసి ఎంతో ప్రాధాన్యత ఇచ్చినట్లు అవుతుందని, భారత ప్రభుత్వ విజన్, అభివృద్ధికి ఈ ప్రాంతం ఎంతో దోహద పడుతుందని కేంద్ర మంత్రిని ఎమ్మెల్యే ఏలూరి కోరారు.చిన్నగంజాం తీర ప్రాంతంలో ప్రజల చిరకాల స్వప్న ఓడల తయారీ పరిశ్రమ నిర్మాణానికి తనవంతు కర్తవ్యం గా బాధ్యతగా తీసుకొని కేంద్ర మంత్రిని కలిసి ఆంధ్రప్రదేశ్ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

## అంగన్వాడి పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు డిశంబరు 12**

ఒంగోలు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఒంగోలు అర్బన్ ఐ.సి.డి.ఎస్. సి డి పి ఓ ఫణి రాజకుమారి తెలిపారు. ఒంగోలు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గుంటూరు రోడ్ లోని ప్రకాష్ కాలనీ ( మైనారిటీ) అంగన్వాడీ కార్యకర్త, అంబేద్కర్ నగర్ 2.( జనరల్ )రిక్షాల బజార్( జనరల్) కొత్తపట్నం మండలం కె పల్లెపాలెం బీసీఏ రంగయ్యపాలెం 1 జనరల్, అల్లూరు 12 ఎస్టి ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఖాళీలను భర్తీ చేయుటకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని అన్నారు. అర్హత కలిగిన దరఖాస్తుదారుల నుండి ఈనెల 11వ తేదీ నుండి 23వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఒంగోలు రామనగర్ లోని ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు దరఖాస్తుల స్వీకరించబడతాయని తెలియజేశారు.

## సాగునీటి సంఘాలకి ఎన్నికల ఏర్పాట్లు...



**సింగరాయకొండ,పెన్ పవర్ డిసెంబర్ 12...**

నీటి సంఘాల నామినేషన్ వేసే వ్యక్తులకు బకాయిలు ఉండకూడదని తాసిల్దార్ రవి అన్నారు. గురువారం సింగరాయకొండ తాసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఆయన మాట్లాడుతూ..14 వ తేదీన శనివారం జరగనున్న నీటి సంఘ ఎన్నికలకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఎన్నికలకు అవసరమైన పాఠశాలలను సిద్ధం చేసినట్లు చెప్పారు. నామినేషన్ వేసే పోటీదారులకు నీటి బిల్లు బకాయి ఉండకూడదని అన్నారు. ఎన్నికలు 14 వ తేది ఉదయం ప్రారంభమై సాయంత్రనికి అభ్యర్థులు ఎంపిక అవుతారని స్పష్టం చేశారు. దీనికి ప్రజల సహకారం కావాలని కోరారు.

## ఎమ్మెల్యేల పనితీరుపై లోకేష్ రహస్య సర్వే




**మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు**
**నియోజకవర్గాల్లో క్షేత్ర స్థాయిలో సాగుతున్న సర్వే**
**ఆరు నెలల పదవీకాలంపై ప్రజాభిప్రాయ సేకరణ**
**ఈ సర్వే ఆధారంగానే త్వరలో ఎమ్మెల్యేలతో ప్రత్యేక భేటీ**
**వారి పనితీరుపై నివేదిక ఇచ్చేందుకు సిద్ధమవుతున్న సీఎం చంద్రబాబు**



## తుఫాను ప్రభావంతో మారిన వాతావరణం

**గురువారం ఉదయం నుంచి మేఘాలతో నిండిన ఆకాశం**
**వీస్తున్న చలిగాలులకు ఇబ్బందులు పడుతున్న రోగులు,వృద్ధులు, చిన్నారులు**
**గత వారంలో కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతులు**
**మళ్లీ భారీ వర్షాలు కురిసి ఇంకెంత నష్టాన్ని కలుగజేస్తాయోనని ఆందోళన**

**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 12**

బంగాళాఖాతంలో ఏర్పడిన మరో అల్పపీడన ద్రోని ప్రభావంతో గురువారం ఉదయం నుంచి వాతావరణం పూర్తిగా మారిపోయింది .దీనితో రైతులు మరింత ఆందోళన గురవుతున్నారు. గురువారం ఉదయం నుంచి ఆకాశం మేఘాలతో నిండి చలి గాలులు వీస్తున్నాయి. దీనితో రోగులు వృద్ధులు చిన్నారులు అనారోగ్యాలకు గురవుతున్నారు. గత వారంలో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పంటలు దాదాపుగా దెబ్బతిని రైతులను కృంగదీసి కోలుకోలేని స్థితికి చేర్చాయి. ముఖ్యంగా పప్పు శనగ పంటపై ఆశ పెంచుకొని ఉన్న రైతులకు భారీ వర్షాలు తీవ్ర కష్టనష్టాలను, ఆవేదనను మిగిల్చాయి .అయితే బంగాళాఖాతంలో ఏర్పడిన మరో తుఫాను ప్రభావంతో తిరుపతి, నెల్లూరు, అన్నమయ్య జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయని, రాబోవు రెండు రోజులలో తుఫాను ప్రభావం ప్రకాశం జిల్లా పై కూడా ఉండవచ్చని వాతావరణ శాఖ చేస్తున్న ప్రకటనలతో రైతాంగం మరింత ఆందోళనకు గురవుతున్నది. గత వారంలో కురిసిన భారీ వర్షాలకు పంటలు తీవ్రంగా దెబ్బతినగా, అరకొరగా మిగిలిన పంటలు ఇప్పుడిప్పుడే కోరుకుంటున్నాయి. ఇలాంటి పరిస్థితులలో మళ్లీ భారీ వర్షాలు కురిస్తే ఆ పంటలను కూడా కోల్పోయి తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెపుతున్నారు. అతివృష్టి, అనావృష్టిలు తమ పాలిట శాపాలుగా మారాయని రైతులు వాపోతున్నారు.

## శీలం వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 12**

గిద్దలూరు టౌన్ లోని ముత్తుముల బాస్కర్ రెడ్డి కల్యాణ మండపంలో శీలం శ్రీనివాసరెడ్డి కుమార్తె పల్లవి,కార్తీక్ రెడ్డి లకు జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



**పీసీ పల్లి పెన్ పవర్ డిసెంబర్ 12**

ట్రాక్టర్ లో అధిక లోడు వేసి నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై జి. కోటయ్య హెచ్చరించారు. గురువారం స్థానిక పెద్ద చెర్లోపల్లి గ్రామ శివారులలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు . ఇందులో భాగంగా కట్టెలలోడుతూ వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్ కు కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రాపర్ లైటింగ్ మరియు రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మంచుపడే కాలంలో రాత్రి సమయాల్లో ఎదురుగా వచ్చే వాహనదారులకు కట్టెల్లోడుతో వచ్చే ట్రాక్టర్ల వల్ల ఇబ్బందులు పడటం జరుగుతుందని , ఇప్పటికే అనేక సంఘటనలు జరిగాయని చెప్పారు. కట్టెలు తోలే ట్రాక్టర్ డ్రైవర్లు అందరూ కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. నిబంధన అతిక్రమించిన వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.

## దశదినకర్మకు హాజరైన నూకసాని





**వలేటివారిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 12**

కుంబాల చెంచయ్య దశదినకర్మకు ఏపీ టూరిజం చైర్మన్ నూక సాని బాలాజీ హాజరైయ్యారు . ఈ సందర్భంగా చెంచయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం తెలుగుదేశం పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు పరిటాల భాస్కర్, గుత్తా కొండయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కాకుమాని ఆంజనేయులు, అమ్మపాలెం సర్పంచ్ చెన్నిబోయిన ఓబుల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి సాధించే దిశగా గ్రామ పంచాయతీలు పనిచేయాలి

## యం.పి.డి. ఓ.జె.సి. చెన్నారావు

**గిద్దలూరు పెన్ పవర్. డిసెంబర్ 12**

క్షేత్ర స్థాయిలో సుస్థిర అభివృద్ధి సాధించే దిశగా గ్రామ పంచాయతీలు పనిచేయాలని, అందుకు ప్రభుత్వ శాఖల అధికారుల ఉమ్మడి కృషి ఎంతో అవసరం అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె.సి. చెన్నారావు పేర్కొన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయిలు వెచ్చిస్తుందని గుర్తు చేశారు. సదరు పథకాలకు అర్హులైన వారిని గుర్తించి వారికి ప్రయోజనం చేకూర్చేందుకు గ్రామ పంచాయతీ ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. 2030 నాటికీ అన్ని స్థానిక ప్రభుత్వాలు సుస్థిర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని కోరారు. అందుకు అనుగుణంగా గ్రామ, మండల, జిల్లా అభివృద్ధి ప్రణాళికలను తయారుచేసుకోవాలన్నారు. సుస్థిర అభివృద్ధిని




సాధించుటకు అన్ని ప్రభుత్వశాఖలతో సమన్వయం కోసం ప్రభుత్వం వివిధ శిక్షణ కార్యక్రములను క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై తరగతులు బోధించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు డి. విజయ, ఐ.సి.డి.యస్., అధికారి బి. జ్యోతి, స్వచ్ఛ భారత్ యం.ఆర్.సి. బాబురావు, ఎ.పి. ఓ రమని, ఇందిరా క్రాంతి పథం సి.సి. రంగనాయకులు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ విజయ రాజుకు బ్యాటరీ సైకిల్ అందజేసిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్

**రెడ్డి చర్ల గ్రామానికి చెందిన గుర్రం విజయరాజుకు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు.**

**రెండు కాళ్లు విరిగి మంచానికే పరిమితమైన విజయరాజు.**

**గత మూడు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్షతగాత్రుడు.**

**సమాచారం తెలుసుకొని విజయ రాజుకు బ్యాటరీ సైకిల్ అందజేసిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు. -ధన్యవాదాలు తెలిపిన విజయరాజు, అతని కుటుంబ సభ్యులు.**



**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 12.**

గత మూడు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపోయి మంచానికే పరిమితమై తీవ్ర ఇబ్బందులు పడుతున్న కొమరోలు మండలం రెడ్డిచర్ల గ్రామానికి చెందిన గుర్రం విజయ రాజుకు దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు గురువారం బ్యాటరీ సైకిల్ అందించి తమ ధాతృత్వాన్ని చాటుకున్నారు. దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ గత ఐదేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, పేద, నిరుపేదలు బడుగు బలహీన వర్గాలు, వితంతువులు, వికలాంగులు ,పేద విద్యార్థులు అనాధలు దితర వారికి సహాయం అందజేస్తూ పలువురి మన్ననలను పొందుతున్నారు. కాగా కొమరోలు మండలం రెడ్డి చర్ల గ్రామానికి చెందిన గుర్రం విజయరాజు గత మూడు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళు విరిగిపోయాయి. దీనితో విజయరాజు నడవలేని స్థితిలో పూర్తిగా మంచాన్ని పరిమితమై జీవిస్తున్నాడు .

ఆ కారణంగా చిన్న చిన్న పనులు చేసుకునేందుకు కూడా ఇతరులపై ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడింది .గుర్రం విజయరాజు పరిస్థితి తెలుసుకున్న దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు తమ ఆర్గనైజేషన్ సభ్యుల సహకారంతో బ్యాటరీ సైకిల్ కొనుగోలు చేసి గురువారం రెడ్డి చర్ల గ్రామానికి వెళ్లి బ్యాటరీ సైకిల్ ను గుర్రం విజయరాజుకు అందజేశారు. దీనితో విజయరాజు , అతని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్కు ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శరత్ బాబు, కార్యవర్గ సభ్యులు కారు మంచి చిన్న పీరయ్య ,పుష్ప రాజ్, రవికుమార్, ఫారెస్ట్ బీట్ అధికారి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన కొమరోలు జెడ్పీటీసీ సభ్యులు సారె వెంకట్ నాయుడు

**తాడేపల్లి లో బుధవారం జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసీపీ నేతలతో జగన్ సమావేశం**

**-గిద్దలూరు వైసిపి ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి లతో జగన్ ను కలిసిన వెంకట నాయుడు.**

**కొమరోలు మండలంలోని పార్టీ పరిస్థితి కూటమి ప్రభుత్వంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న జగన్మోహన్ రెడ్డి.**

**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 12**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లి లోని పార్టీ కార్యాలయంలో కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారె వెంకట నాయుడు కలిశారు. తాడేపల్లిగూడెంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో బుధవారం ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన వైసిపి ప్రజా ప్రతినిధులు నేతలతో జగన్మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరినట్లుగా వెంకటనాయుడు తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి తో పాటు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి శివ ప్రసాద్ రెడ్డి తదితరులతో కలసి వెంకట నాయుడు జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఆ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి తనతో కరచాలనం చేస్తూ కొమరోలు మండలంలోని పార్టీ పరిస్థితి, కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారని, మండలంలో పార్టీ పరిస్థితి బాగున్నదని ,కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లుగా తాను



జగన్మోహన్ రెడ్డికి వివరించానని వెంకట నాయుడు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేసి కొమరోలు మండలం వైఎస్ఆర్సిపికి కంచుకోటగా చేస్తామని తమ హామీ ఇచ్చామని ఆయన తెలిపారు.

# విద్యుత్ విజిలెన్స్ తనిఖీ



**దొనకొండ డిసెంబర్ 12 పెన్ పవర్**

మండలంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో దొనకొండలో రైడింగ్ తనిఖీలు నిర్వహించారు జిల్లా స్థాయిలో 11 సెక్షన్లు ఉండగా 42 టీములుగా విభజింపబడి దొనకొండ సెక్షన్ లో గా ఈరోజు తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా విజిలెన్స్ అధికారులు తెలియజేశారు. దొనకొండ లో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు మండల స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విజిలెన్స్ డిపార్ట్మెంట్ ఈఈ హైమావతి, ఈఈ పాలగిరి శ్రీనివాసులు, డి ఈ ఈ హరిబాబు పొదిలి, డి ఈ ఈ. డివి కృష్ణారెడ్డి దర్శి డి ఈ ఈ శ్రీనివాసులు విద్యు త్ విజిలెన్స్ అధికారి. బీటీ నాయక్ సిఇ,విద్యుత్ విజిలెన్స్ అధికారి దొనకొండ ఏఈ నాగూర్ వారి ఆధ్వర్యంలో విజిలెన్స్ దాడులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 42 మంది టీంలు గా విభజించబడి జిల్లాస్థాయి 11 సెక్షన్లు ఉండగా అందులో నుండి 42 మందిని ఈరోజు దొనకొండలో ప్రతి పల్లెలో విజిలెన్స్ దాడులు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు వక్తలు మాట్లాడుతూ చట్ట రిచ్చ విద్యుత్ నేరమంటూ విద్యుత్ కన్జ్యూమర్లు ఏదైనా సమస్యలు కొన్ని తెచ్చుకోకుండా దొంగ విద్యుత్ వాడటం అనేది సౌర్యం నేరమంటూ అంతేకాకుండా ఎక్కడ ఎటువంటి నేరారూపనున్న తక్షణమే అధికారులకు తెలియజేయాలంటూ పలు సమస్యలను వివరించడమైనది. ఇందులో భాగంగా 3 065 కనెక్షన్లను తనిఖీలు నిర్వహించగా 10 కనెక్షన్లకు పట్టుకోవడమైనది అందుకుగాను 41 వేలు అపరాధ రుసుముగా పెనాల్టీలు వేయడమైనది. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల నుండి ఏఈలు, ఎల్ఐలు లైన్మెన్లు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మార్చి నాటికి 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం

**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 12**

గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలను మార్చి నాటికీ 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. నాడు వైసిపి హయాంలో వైద్యశాలలో నాసిరకంగా జరిగిన నిర్మాణాలను ఇటీవల కాలంలో పరిశీలించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వైద్యశాఖ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గురువారం వైద్యాశాఖ అధికారి సి ఈ సుధాకర్ రెడ్డి గిద్దలూరు ప్రభుత్వ వైద్యాశాలను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఉన్నత అధికారులు, వైద్యులతో సమావేశమై వైద్యశాలలో జరగవలసిన అభివృద్ధి పై చర్చించి, మార్చి నాటికీ ప్రజలకు 100 పడకలు అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొమరోలు లోని ఆరో నెంబరు అంగన్వాడి కేంద్రంలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి


***ఓసి మహిళకు రిజర్వ్ చేసిన ఆయా పోస్టు.***

***ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండి, వివాహితులై అదే గ్రామంలో నివాసం ఉండేవారై ఉండాలి.***

***నోటిఫికేషన్ విడుదల చేసిన గిద్దలూరు సిడిపిఓ బి. జ్యోతి.***

***వివరాలు వెల్లడించిన కొమరోలు ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి.***





**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 12**

కొమరోలు పట్టణంలోని ఆరవ నెంబరు అంగన్వాడి కేంద్రంలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టుకు అర్హతగల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కొమరోలు ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి తెలిపారు .ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఆయా పోస్ట్ భర్తీ చేసేందుకు గిద్దలూరు సిడిపిఓ బి. జ్యోతి నోటిఫికేషన్ విడుదల చేశారని ఆమె చెప్పారు .ఆరవ నెంబర్ అంగన్వాడి కేంద్రంలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టును ఓసీలకు కేటాయించారని, దరఖాస్తు చేసుకునే మహిళలు ఏడవ తరగతి వరకు చదివి వివాహితులై అదే గ్రామంలో నివసించే వారే ఉండాలన్నారు. 2024 జూలై 1 నాటికి 21 సంవత్సరాల వయసు నిండి ఉండి 35 సంవత్సరాలలోపు వయసుగల యువతులు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని ఆమె తెలిపారు. ఎంపికైన ఆయాకు నెలకు 7000 రూపాయలు గౌరవ వేతనం ప్రభుత్వం అందిస్తుందని ఆమె తెలిపారు. కావున అర్హత ఆసక్తి ఉన్న మహిళా అభ్యర్థులు ఈనెల 23వ తేదీలోగా గిద్దలూరు సిడిపిఓ కు కు దరఖాస్తులు సమర్పించాలని చేయాలని వసంతకుమారి తెలిపారు.

## గ్రామాల సుస్థిర అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న

# పథకానికి అందరి సహకారం అవసరం

గ్రామాల అభివృద్ధికి నిధుల వినియోగం పై సమర్పించే గ్రామాల అభివృద్ధి ప్రణాళిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు. కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి.

గ్రామాల సుస్థిర అభివృద్ధి కార్యక్రమంపై సర్పంచులకు వివిధ శాఖ అధికారులు సిబ్బందికి ప్రారంభమైన శిక్షణ తరగతులు.

అధికారులు గ్రామ సచివాలయాల సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి. కొమరోలు ఎంపీపీ కామూరి అమూల్య.

శిక్షణ తరగతులకు ఇద్దరు సర్పంచ్ లు మాత్రమే హాజరు -గతంలో నిర్వహించిన జిబి ఓ పి శిక్షణా తరగతులకు హాజరుకాని సర్పంచులు.






**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 12**

గ్రామాల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు ,సిబ్బంది సమన్వయంగా సమిష్టిగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలీ పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న గ్రామాల సుస్థిరత అభివృద్ధి లక్ష్యం కార్యక్రమం పై సర్పంచులకు, వివిధ శాఖల అధికారులు సిబ్బందికి అవగాహన కల్పించేందుకు గురువారం కొమరోలు లోని మండల పరిషత్ సమావేశపహాలులో రెండు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఆ కార్యక్రమానికి ఎంపీడీవో మస్తాన్వలి అధ్యక్షులు వహించగా, ఎంపీపీ కావూరి అమూల్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామపంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ,వాటికి కేటాయించిన నిధులు తదితర అంశాలను శాఖల వారీగా గ్రామ స్వరాజ్ పోర్టల్ లో అప్లోడ్ చేయవలసి ఉన్నదని తెలిపారు ఏ శాఖ ఏ అభివృద్ధికి ఎంత నిధులు కేటాయించి ఖర్చు చేసింది, రాబోవు ఆర్థిక సంవత్సరానికి ఇంకెన్ని నిధులు అవసరమవుతాయో వివరిస్తూ ప్రణాళికను రూపొందించాలని ఆయన కోరారు. అన్ని శాఖలు సమిష్టిగా సమన్వయంగా కృషి చేసినప్పుడే గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తాయని ఆయన పేర్కొన్నారు. గ్రామ సర్పంచుల సహకారం ఎంతో అవసరమని వారి సలహా సూచనలను పాటిస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. సమిష్టి గ్రామ అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను మంజూరు చేస్తాయని అందువల్ల ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇచ్చి శాఖల వారీగా ప్రణాళిక రూపొందించాలని ఆయన కోరారు .ముఖ్యంగా సుస్థిర గ్రామాభివృద్ధి లక్ష్యం పథకంలో ముఖ్యంగా తొమ్మిది విభాగాలు ఉన్నాయని ,అభివృద్ధి భావనలు, నీటి సమస్య గల గ్రామాలను గుర్తించడం ,ఆరోగ్యవంతమైన గ్రామాల ఏర్పాటుకు చర్యలు, బాలహిత పంచాయితీలు, పరిశుభ్రమైన మరియు స్వచ్ఛమైన గ్రామం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఆయన వివరించారు. 2030 నాటికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు .శిక్షణ తరగతులు శుక్రవారం కూడా కొనసాగుతాయని, అందువల్ల సర్పంచులు ,వివిధ శాఖల అధికారులు ,సిబ్బంది శిక్షణా తరగతులలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఎంపీపీ కావూరి అమూల్య మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాల అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యమని అన్నారు .అందువల్ల అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంగా సమిష్టిగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న వెటర్నరీ విఆర్ఓ, సర్వేయర్లు తదితర ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి తోడ్పడాలని అన్నారు .పశువర్ధక శాఖ అసిస్టెంట్లు పశువులు ఉదయం మేతకు వెళ్లే ముందు గ్రామాలకు వెళ్లి పశువులకు వైద్య పరీక్షలు చేయాలని, అలాగే సాయంత్రం పశువులకు వచ్చే సమయంలో కూడా సేవలు అందించాలని ఆమె కోరారు. వీఆర్వో ,సర్వేయర్లు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు విలువ పంట నష్టాల వివరాలు నిష్పక్షపాతంగా నిజాయితీగా సేకరించి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఆమె కోరారు. అధికారులు అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలలను తరచుగా సందర్శించాలని ఆమె కోరారు. శిక్షణ తరగతులకు మండలంలోని 14 గ్రామపంచాయతీలో చెందిన సర్పంచులకు ఆహ్వాన పత్రాలు పంపినప్పటికీ ,వారిలో కేవలం రెడ్డి చర్ల సర్పంచ్ , ఉమాదేవి , బాదినేనిపల్లి సర్పంచ్ జయరామిరెడ్డి మాత్రమే హాజరయ్యారు. ఇటీవల నిర్వహించిన జి బి ఓ పి శిక్షణా తరగతులకు కూడా సర్పంచ్ లు హాజరు కాకపోవటం గమనార్హం. శిక్షణా తరగతుల కార్యక్రమంలో ఎంపీపీ అమూల్య, తాటిచెర్ల ఎంపిటిసి సభ్యులు కామూరి శ్రీనివాసరెడ్డి ఎంపీడీవో మస్తాన్వలి, ఈ ఓ పి ఆర్ బ్రహ్మయ్య, పంచాయతి రాజ్ ఏ ఈ ఈరయ్య, వైద్య ఆరోగ్యశాఖ హెచ్ఈఓ ఆవులయ్య ,ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి, మండలంలోని వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రామ సచివాలయాల సిబ్బంది ,మహిళా పోలీసులు, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.






## దద్దాలను కలిసిన బద్దెల



**పీసీపల్లి పెన్ పవర్ డిసెంబర్ 12**

కనిగిరి నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ను వైసీపీ యువ నాయకులు బద్దెల లక్ష్మణ్ రెడ్డి, గోపాల్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. కనిగిరిలో ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పీసీపల్లి మండలంలోని రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా ఇరువురు చర్చించారు. అనంతరం దద్దాల మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని అన్నారు. సామాన్య కార్యకర్తగా ఉన్న తనకు ఎమ్మెల్యేగా సీటు ఇచ్చి గౌరవించిన జగనన్నకి రుణపడి ఉంటాను అని చెప్పారు.

## రైతులను దగా చేసిన

# కూటమి ప్రభుత్వం

### నాడు అన్నదాతకు అండగా జగనన్న

### రైతు సంక్షేమమే వైసిపి లక్ష్యం







**ఒంగోలు పెన్ పవర్ డిసెంబర్ 12**

అన్నదాతలకు అబద్ధపు మాటలు చెప్పి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం నేడు రైతు సంక్షేమాన్ని పట్టించుకోకుండా,విత్తనాలు ఎరువులు,పురుగుమందుల రేట్లు అమాంతంగా పెంచేసి రైతులపై మోయలేని భారం మోపుతున్నారని,వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులు,దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు.అన్నదాతలకు అండగా వైసిపి అనే కార్యక్రమం ద్వారా నేడు ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలులో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్టు గురువారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు అండగా ఉండేందుకు, అన్నదాతలతో కలిసి అంబేద్కర్ భవన్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కు వినతి పత్రం అందిస్తామని అన్నారు.కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను ప్రస్తుత సిఎం చంద్రబాబు నాయుడు దగా చేశాడని,రైతులకు ఇస్తామన్న 20వేల భరోసా డబ్బులు ఇవ్వకుండా రైతన్నలను విలువునా మోసం చేసిందని, పంటలు నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు.రైతుల పంటలకు భరోసా కల్పించే ఇన్సూరెన్స్ నేటికీ కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని,దీంతో రైతన్నలు మానసిక వేదనకు గురవుతున్నారని,బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు ఇన్సూరెన్స్ తో పాటు, రైతుబరోసా కేంద్రాల ద్వారా పంటలకు మద్దతు ధర కల్పించి అమ్మకాలు కొనసాగించామన్నారు.

అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఏవిధంగా అయితే అండగా ఉన్నామో,ఇప్పుడు కూడా రైతులకు అన్ని విధాల అండగా ఉండి,అన్నదాతలు తలెత్తుకుని జీవించేలా భరోసా కల్పించడమే వైఎస్ఆర్సిపి లక్ష్యమని బూచేపల్లి అన్నారు.రైతులకు మద్దతుగా రైతులు,వైసీపీ నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.త్వరలో జెడ్పీ చైర్మన్ కి ఎసరు అంటూ జిల్లా లో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని,జెడ్పీ చైర్మన్ పదవిని దింపడం ఎవ్వరివల్ల కాదని,బూచేపల్లి కుటుంబం బెదిరింపులకు భయపడదని,ప్రజలంతా తమ వైపు అండగా ఉన్నారని అన్నారు.మాజీ సిఎం ను నేను కలిస్తే నన్ను పట్టించుకోవడం లేదంటూ టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని,ఇలాంటి తప్పుడు ప్రచారాన్ని కొందరు టీడీపీ సానుబూతిపరులు మానుకోవాలన్నారు.మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి నిరంతరం వైసీపీ నాయకులు కార్యకర్తలు పట్ల అభిమానం చూపుతారని,వైసీపీ పార్టీ నాయకులంటే ఆయనకు ఎంతో గౌరవమని బూచేపల్లి తెలిపారు.జెమిలీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ,,ఒంగోలు ఇన్చార్జి రవిబాబు,నగర అధ్యక్షులు కటారి శంకర్, ప్రచార కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామరాజు క్రాంతికుమార్,బీసీ నాయకులు బోట్ల సుబ్బారావు,చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, రైతు సంఘం అధ్యక్షులు మారెడ్డి సుబ్బారెడ్డి మహిళా సీనియర్ నాయకులు ,బడుగు ఇందిర,భూమిరెడ్డి రమణమ్మ,మేరికుమారి, ప్రసన్న,మీరవలి పాల్గొన్నారు.

## మంద కృష్ణను కలిసిన పలువురు నేతలు



**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 12**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగని హైదరాబాదులోని వారి గృహంలో ప్రకాశం జిల్లా లో ఉన్న ముఖ్య నాయకులు అందరూ మర్యాద పూర్వకంగా కలిసినట్లు మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా వర్ల దేవదాసు మాదిగ మాట్లాడుతూ భారతదేశానికి సామాజిక ఉద్యమం స్థాపించడానికి కారణమైన ప్రకాశం జిల్లాలోని ముఖ్య నాయకులు అంటే నాకు అత్యంత అభిమానమని మంద కృష్ణ మాదిగ అన్నారని తెలిపారు. తన గృహంలో రెండు గంటలపాటు మాతో సమయం గడపడం,కొన్ని విషయాలు మాతో మాట్లాడి మమ్ములను ఆప్యాయంగా పలకరించడం ద్వారా ప్రకాశం జిల్లా నాయకుల మీద ఉన్న అభిమానానికి ఇదొక నిదర్శనం ఇది మాకు అత్యంత సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఎన్ని ఆటుపోటులు ఎదురైనప్పటికిని ఇప్పటివరకు ఏబీసీడీ వర్గీకరణ కోసం ఉద్యమం లో కమిట్మెంట్తో పనిచేసిన మిమ్ములను అభినందిస్తున్నాను అని అనడంతో మాకు ఒళ్ళు పులకించిపోయి%ళి%దని ఇటువంటి మహా నాయకుని నాయకత్వం లో పని చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. మీరు మరింత కష్టపడి పనిచేయాలని మంద కృష్ణ మాదిగ చెప్పగా కష్టపడి పని చేస్తామని మాట ఇచ్చి వచ్చామని మాట ఇచ్చిన ప్రకారం పనిచేసి రాష్ట్రం లో ముందు వరుసలో ఉన్న మన ఉమ్మడి ప్రకాశం జిల్లా ను భవిష్యత్తు లోను అదే స్థానంలో ఉండే విధంగా అందరం కష్టపడి పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు జలదంకి నరసింహారావు మాదిగ, ఆనంద్ మాదిగ, లక్ష్మీనరసింహ మాదిగ, రాజు మాదిగ, కాశి రావు మాదిగ, కృష్ణ ఫర్ మాదిగ తదితరులు మందకృష్ణ మాదిగని కలిసిన వారిలో ఉన్నారు.

## పొగాకు బోర్డు అనుమతి మేరకు మాత్రమే

# పొగాకు పండించాలి

### పొగాకు ధరలు ఆశాజనకంగా ఉండకపోవచ్చు

### బ్రెజిల్, చైనా, జింబాబే దేశాల్లో అధికంగా పొగాకు ఉత్పత్తి

### రైతులు పొలాలు కౌలుకు తీసుకుని నష్ట పోవద్దు




**వలేటివారిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 12**

పొగాకు బోర్డు అనుమతి మేరకు మాత్రమే పొగాకు పండించాలని, రైతులు పొలాలు కౌలుకు తీసుకుని నష్టపోవద్దని, ధరలు ఆశాజనకంగా ఉండకపోవచ్చు అని బోర్డు అధికారులు తెలిపారు. గురువారం శాకవరం గ్రామం లో రైతులుకు పొగాకు పంట లో పాటించవలసిన సస్య రక్షణ చర్యలు, రసాయన అవశేష నిర్మూలన మీద శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 26 వ వేలం నిర్వహనాదికారి శ్రీ. ఎమ్. కిరణ్ మరియు చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం పొగాకు పంటలో సిటిఆర్ఐ అధికారులు సూచించిన పురుగు మందులను మాత్రమే అవసరం అయిన మోతాదులో పిచికారి చెయ్యాలి అన్నారు. పురుగు మందుల అవశేషాలు, పొగాకేతర అన్యపదర్థలు లేని పొగాకు ని పండించడం ద్వారా మంచి దిగుబడి తోపాటు మంచి ధరలు పొందొచ్చు అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ శివ కుమార్ గ మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయం గా వాతావరణ పరిస్థితులు కారణంగా పొగాకు పండించేకూడా బ్రిజిల్ , చైనా, జింబంబే మొదలగు దేశాలలో పొగాకు ఉత్పత్తి అధికంగా ఉన్నది అని, కావున ఈ సంవత్సరంకూడా మన దేశంలో పొగాకు ధరలలో హెచ్చు తగ్గులు ఉండవచ్చును అని రైతులకు తెలియచేశారు. అందువల్ల రైతులు ఎవ్వరూపించింది కూడా అధిక ధరలకు బ్యారన్ లను మరియూ పొలాలను కౌలుకి తీసుకొని పొగాకు పంటను సాగు చేసి నష్టపోవద్దు అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఐటీసీ మేనేజర్ జి. వెంకట్ రావు మాట్లాడుతూ మేము సరఫరా చేసే నీళ్లలో కరిగే ఎరువుల నీ అందరూ ఉపయోగించుకోవాలి అని తెలియజేశారు. అధిక వర్షపాతం పడినప్పుడు పంట వేసిన పొలాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. పిఎస్ఎస్ కంపెనీ ప్రతినిది రామాంజనేయులు మాట్లాడుతూ ప్రస్తుతం కర్ణాటక మార్కెట్ లో హై గ్రేడ్ పొగాకు 290 రూపాయల మాత్రమే అని లో గ్రేడ్ పొగాకు మార్కెట్ 230 నుండి 200 మాత్రమే అని, అందువల్ల లో గ్రేడ్ పోగకు దిగుబడి వస్తే రైతులు నష్టపోతారు అని తెలియచేశారు.

జిపిఐ కంపెనీ ప్రతినిధి ఉన్నం శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ సంవత్సరం పొగాకు పంట ధరలు అంత ఆశాజనకం గా ఉండకపోవచ్చునని మరియు మంచి గ్రేడు పొగాకు పండనట్లు అయితే రైతులు మరింత ఇబ్బంది పడవలసి వస్తుంది అని తెలియచేశారు. పొగాకు లో పొటాసియం వాడకం పెంచడం వల్ల కొంత హై గ్రేడు పొగాకు దిగుబడి సాధించవచ్చు అని మరియు పొగాకు మండేలమీద ఎక్కవ కాలం చెడిపోకుండా ఉండే సామర్థ్యం పెరుగుతుంది అని తెలియచేశారు. కావున రైతు సోదరులు పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పొగాకు పండించాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో పొగాకు బోర్డు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# తోటవారిపాలెం రెవిన్యూ సదస్సుకు విశేష స్పందన

## విసుగు విరామం లేకుండా సావధానంగా ప్రజల సమస్య లు విని, అర్జీలు స్వీకరించిన తహసీల్దార్ గోపికృష్ణ



**చీరాల, డిసెంబర్ 12, పెన్ పవర్**

చీరాల మండలం, తో టవారిపాలెంలో, కొనసాగుతు న్న రెవెన్యూ సదస్సుకు, ప్రజల నుంచి విశేషస్పందన లభించిం ది. ప్రజలు తెలుపు తున్న సమ స్యలను, విసుగు విరామం లే కుండా, ఎంతో సావధానంగా, ఓపికగా తహసీల్దార్ గోపికృష్ణ విని, ప్రజల వద్ద నుండి అర్జీ లను స్వీకరించారు. ప్రాధాన్య తా క్రమంలో వీలైనంత త్వర గా, ఆయా అర్జీలను పరిష్కరి స్తామని భరోసా ఇచ్చారు.తోట వారిపాలెం రెవెన్యూ సదస్సు లో సర్వే కి ఒకటి, ఫ్రీ హోల్డ్ కు ఒకటి, పట్టాదారు పాస్ బుక్ కు 3, డీకే పట్టాకి ఒకటి, పాస్ బుక్ కు ఒకటి, ఆన్లైన్ కు 14, మొత్తం 20 అర్జీలు అందాయని, తహసీల్దార్ గోపీ కృష్ణ తెలి పారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, రాజకీయ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# నూతన ఆపరేషన్ థియేటర్ ప్రారంభోత్సవము







**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ బాపట్ల డిసెంబర్ 12:**

సూర్యలంక రోడ్ లోని యజ్ఞ హాస్పిటల్లో నూతనంగా ఏర్పాటు చేయబడిన నూతన ఆపరేషన్ థియేటర్ ను శాసనసభ్యులు వేగేసన నరేంద్ర వర్మ గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేదవారికి అందుబాటులో జనరల్ సర్జరీలు, ఎముకలు మరియు కీళ్ల సర్జరీలు అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేయటం అభినందనీయమని ఈ అవకాశాన్ని బాపట్ల నియోజకవర్గ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బా వుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, గోలపల శ్రీనివాసరావు, కళ్లెం హరినాథ్ రెడ్డి, చేజర్ల నారాయణరెడ్డి, ఆడిటర్ సుబ్రహ్మణ్యం, గుండె మరియు జనరల్ వైద్యనిపుణులు : యజ్ఞ శ్రీకాంత్ బెల్లంకొండ, డాక్టర్ మాధవి, ఎముకలు కీళ్ల శస్త్ర చికిత్స నిపుణులు : డాక్టర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మీడియా ప్రతినిధులపై దాడి చేసిన సినీ యాక్టర్ మంచు మోహన్ బాబు ను వెంటనే అరెస్ట్ చేయాలి

## మోహన్ బాబు మీడియాకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్

## డిఎస్పీకి వినతిపత్రం అంద జేసిన చీరాల జర్నలిస్టులు





**చీరాల, డిసెంబర్ 12, పెన్ పవర్**

మీడియా ప్రతినిధుల పై దాడి చేసిన, సినీ నటుడు మంచు మోహన్ బాబు ను అరెస్ట్ చేయాలని, డిమాండ్ చేస్తూ,ప్లకార్డులతో, ఎ.పి.యు. డబ్ల్యూ.జె., ఆధ్వర్యంలో, చీరా ల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీ డియా ప్రతినిధులు, మోహన్ బాబు వైఖరిపట్ల నిరసనవ్యక్తం చేశారు.మోహన్ బాబు డౌన్.., డౌన్.., అంటూ నినాదాలు చే శారు. ఈ సందర్భంగా పలువు రు పాత్రికేయులు మాట్లాడు తూ, సీనియర్ సినీ నటుడు మోహన్ బాబు మీడియా వ్యక్తి పై విచక్షణ రహితంగా, మైక్ తీసుకొని దాడి చేయడాన్ని, తీవ్రంగా ఖండిస్తున్నామన్నా రు. మోహన్ బాబు, మీడియా పట్ల వ్యవహరించిన తీరు దారుణమన్నారు. తక్షణమే మోహన్ బాబు ను అరెస్ట్ చే యకపోతే, పెద్ద ఎత్తున ఆందో ళన కార్యక్రమాలు చేపడతామ ని హెచ్చరించారు. దేశంలో ఫో ర్తఎస్టేట్ గా పిలవబడే మీడి యాకు, మోహన్ బాబు బహి రంగ క్షమాపణ చెప్పాలని డి మాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి,డిఎస్పి మొయిన్ కు,వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో చీరాల జర్నలి స్టుల సంఘం నాయకులు, ప్రిం ట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో దత్త జయంతి మహోత్సవవేడుకలు

## మహోత్సవ వేడుకలలో భాగంగా శ్రీరామ యంత్ర స్థాపన

## ఈ నెల 13న శ్రీ అనఘాదేవి సమేత దత్తాత్రేయ స్వామి వారి కళ్యా ణమహోత్సవం

## ఈ నెల 15న దత్త జయంతి మహోత్సవ వేడుకలు

**వేటపాలెం, డిసెంబర్ 12,పెన్ పవర్**

వేటపాలెం పరిధిలోని, దత్త క్షేత్రంనందు దత్త జయంతి మహోత్సవ వేడుకలు అత్యం త ఘనంగా జరుగుతున్నాయి. అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు, ఆరవరోజు అత్యంత అద్భుతం గా భక్తి తత్వ కార్యక్రమాలు ని ర్వహించి,భక్తులు వ్రాసిన రామ కోటిని,శ్రీరామయంత్రాన్ని,క్షేత్రం నందు ఏర్పాటు చేస్తున్న రామ స్తూపం నందు, అత్యంత భక్తిశ్ర ద్ధలతో రామనామ మంత్ర పా రాయణతో నిక్షిప్తం చేశారు. క్షేత్రం నందు దత్తయజ్ఞం, పంచ దత్తుల పూజ, తదుపరి దత్త పరివారం వారు, సిద్ధ మంగళ స్తోత్రాన్ని, 1008 సార్లు అత్యం త భక్తిశ్రద్ధలతో పారాయణం చే యగా, చుండూరి లక్ష్మి ఆధ్వ ర్యంలో, శ్రీ వెంకటేశ్వర కోలాట భక్త బృందం, దత్త క్షేత్ర ఆవరణ లోని, రామ భక్త హనుమాన్ మందిరంలో ప్రదర్శించిన, కో లాట ప్రదర్శన భక్తులను ఆక ట్టుకుంది. ఈ సందర్భంగా దత్త క్షేత్ర కన్వీనర్ ప్రమీలా దేవి మా ట్లాడుతూ, శ్రీరామకృష్ణ గురూ జీ సంకల్పం మేరకు, రామ స్థూ పం ఏర్పాటు చేసి, ఇందులో వారి స్వహస్తంతో లిఖింపజేసి న రామ మంత్ర లేఖలు కూడా, స్తూపంనందు నిక్షిప్తంచేయటం, చాలా ఆనందంగా ఉందన్నా రు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు ప్రత్తి వెంకటసుబ్బా రావు మాట్లాడుతూ, ఈ నెల 15 వ తేది ఆదివారం, దత్త జయంతి మహోత్సవ వేడుక లను, అత్యంత ఘనంగా నిర్వ హించేందుకు ఏర్పాట్లు చేస్తు న్నామన్నారు. స్వామివారికి ఆ రోజునఉదయం ఎనిమిదిగంట లనుండి నమకము,చమకము లతో అభిషేకాలు జరుగుతా యని, ఈ నెల 13వ తేది ఉద యం శ్రీ అనఘాదేవి సమేత దత్తాత్రేయ స్వామి వారి కళ్యా ణమహోత్సవం, దత్తమండపం నందు, సామూహికంగా



భక్తుల చే నిర్వహించబడుతుందని, తె లియజేశారు. క్షేత్ర అభివృద్ధిలో భాగంగా,దత్తస్తూపము, గాయ త్రీ స్తూపము, లక్ష్మీ స్తూపము ఏర్పాటు చేసుకొని, ఆలయం లో స్వామి సంకల్పం మేరకు, అత్యంత భక్తి శ్రద్ధలతో, రామ స్తూపాన్ని ఏర్పాటు చేశామని, శ్రీ దత్తాత్రేయస్వామి వారి షోడ శదత్త అవతారాల మండపాల ఏర్పాటు, వాటికి సంబంధించి న ప్రదక్షణ నియమం ప్రకారం, 8 ఆకారంలో ప్రదక్షణ చేసేందు కు ఏర్పాట్లు, పూర్తవుతున్నా యన్నారు.ఆలయ అర్చక స్వా ములు మృత్యుంజయుడు చే తుల మీదుగా, ప్రత్యేక పూజ లు నిర్వహించి, భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.కార్య క్రమంలో ఆలయసహాయకార్య దర్శి కరణం మురళీకృష్ణ, కోశా ధికారి గుర్రం రంగనాయకులు, సభ్యులు కన్నయ్య, రాంబాబు, వెంకటరావు, దత్త పరివారం బండ్ల చంద్ర, చంద్రకళ, రమా దేవి, మారుపోకల లక్ష్మి, పెను గొండ భువనేశ్వరి, రేష్మిక, శ్రీరా మ్ కుమారి, రాజేశ్వరి తదిత రులు పాల్గొన్నారు.

# పార్టీల రహితంగా ప్రతి ఒక్కరికీ సాయం అందిస్తాం

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ప్రత్తిపాటి పుల్లారావు





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 12**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను పలువురు లబ్ధిదారులకు మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం ఉదయం వారి నివాసం వద్ద అందజేయడం జరిగింది. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని 26 మంది లబ్ధిదారులకు24 లక్షల 24 వేల 443 రూపాయలకు చెందిన చెక్కులను ప్రత్తిపాటి పుల్లారావు అందించారు.ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ వివిధ రకాల ఆరోగ్య సంబంధిత సమస్యలతో ఆసుపత్రుల్లో చేరి,బిల్లులు చెల్లించలేని నిరుపేదలను ఆదుకునేందుకు ప్రవేశ పెట్టిన ఈ పథకాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా, పార్టీల రహితంగా ప్రతీ ఒక్కరికీ అమలు చేసేందుకు తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ, కుటుంబ సభ్యుల వైద్యం కోసం ఎంతో ఖర్చుతో కూడిన వైద్యాన్ని చేయించి ఇబ్బందులలో ఉన్న మాకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు ద్వారా మా కుటుంబాలను ఆదుకున్న శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కు తమ ధన్యవాదాలు తెలియజేశారు.

# అన్నదాతకు అండగా వైసిపి పోస్టర్ ఆవిష్కరణ...



**పల్నాడు జిల్లా పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 12**

అన్నదాతకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ" అనే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం నాడు నరసరావుపేటలో ఆవిష్కరించిన పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ,మాజీ మంత్రి విడదల రజిని ,మాజీ ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్ రెడ్డి, బొల్లా బ్రహ్మ నాయుడు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను విస్మరించడంతో వైసిపి అధినేత జగన్ రైతన్న పక్షాన పోరాటానికి పిలుపునిచ్చారన్నారు. ఎన్నికల హామీలు, పెట్టుబడి సాయం రూ. 20వేలు, వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం, మద్దతు ధర, తదితర సమస్యలపై ఈ నెల 13వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద రైతుల కు న్యాయం చేయాలని నిరసన తెలియజేసి ఆయా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు, ఈ నిరసన కార్యక్రమలలో వైసిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని రైతులకు అండగా నిలిచి విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో వైసిపి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# దాల్ మిల్లులో చోరికి పాల్పడినదొంగ అరెస్ట్...

## మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పీ నాగేశ్వరరావు

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధిడిసెంబర్12**

నియోజకవర్గ పరిధిలోని నాదెండ్ల మండలం గణపవరం గ్రామ పరిధిలోని దాల్ మిల్లులో ఈ నెల 9న చోరీ జరిగిన విషయం తెలిసిందే. ఈ మేరకు డీఎస్పీ నాగేశ్వరరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ మిల్లులో చోరీకి పాల్పడిన సందీప్ అనే నిందుతుడిని అరెస్టు చేసి, అతని నుంచి రూ.4,35,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై 23 కేసులు ఉన్నాయన్నారు. ముద్దాయిని కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అనంతరం ప్రజలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు.మీడియా సమావేశంలో రూరల్ సీ ఐ సుబ్బా నాయడు నాదెండ్ల ఎస్ ఐ పుల్లారావు ,రూరల్ ఎస్ ఐ జి అనిల్,తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

## - బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి

**పెన్ పవర్, డిసెంబరు 12, అద్దంకి**

బాలల హక్కుల వై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. గురువారం ఆమె మండలంలోని వివిధ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఏల్చూరు లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరియు కేజీబీవీ బాలికల ఉన్నత పాఠశాల, మరియు కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల రికార్డులు, డ్రాప్ అవుట్ విద్యార్థుల వివరాలను తెలుసుకొన్నారు. ప్రతి విద్యార్థి కూడా ఏ కారణం చేతనైనా డ్రాప్ అవుట్ కాకుండా చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనం పథకం రిజిస్టర్లు మరియు స్టాకు వివరాలను పద్మావతి పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి బాలల హక్కుల పై అవగాహన కలిపించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. మధ్యాహ్న భోజనం పై సంతృప్తిని వ్యక్తం చేసి కుకింగ్ ఏజెన్సీ వారిని అభినందించారు. అలానే వారు పూటావారిపాలెం లో అంగన్వాడీ కేంద్రాన్ని మరియు బాలాజీ హైస్కూల్ లో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ తపని సారిగా ఉండాలి అని మరియు కంప్లైంట్ బాక్స్ ఉండాలి అని స్కూల్ మేనేజ్మెంట్ కు ఆదేసించటం జరిగింది,అలాగే మన బాల భారతి ప్రైవేట్ పాఠశాలను తనిఖీ చేశారు. అన్నీ పాఠశాలలో ప్రహరీ క్లబ్స్ ని ఏర్పాటు చేయవసినదిగా మండల విద్యాశాఖ అధికారి ని ఆమె ఆదేశించారు .ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి ఏ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారులు, వి.కోటేశ్వరరావు , డి.దినేష్ కుమార్ , వైద్యాధికారి జె . నిర్మల్ కుమార్ , ప్రధానోపాధ్యాయులు దారా బాలయ్య, ఎస్ ఓ శ్రీలక్ష్మి, నూతలపాటి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 12**

మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రతిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో డాక్టర్ అగర్వాల్ ఐ కేర్ హాస్పిటల్,వారి సౌజన్యముతో చిలకలూరిపేట పురపాలక సంఘ పరిధిలో పనిచేయుచున్న పారిశుధ్య కార్మికులకు ఉచిత కంటి వైద్య శిభిరమును ఫైర్ స్టేషన్ పక్కన గల పారిశుధ్య కేంద్రం నందు, ఏర్పాటు చేయడము జరిగినది ఈ కార్యక్రమానికి మునిసిపల్ కమీషనర్ ప్రతి శ్రీ హరి బాబు, ముఖ్య అతిధిగా హాజరై మెడికల్ క్యాంపు ను ప్రారంబించారు ఈ సందర్బంగా కమీషనర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఈ చక్కని సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ టి వెంకటేశ్వర్లు,డాక్టర్ వంశిక్రిష్ణ శానిటరి ఇన్స్పెక్టర్ లు రమణారావు , సీ హెచ్ సునీత , మరియు మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే గేట్ల స్థానంలో ఆర్ఓబి, ఆర్‌యుబిలు ఏర్పాటు చేస్తాం ఎమ్మెల్యే





**కావలి పెన్ పవర్ డిసెంబర్ 12**

కావలి నియోజకవర్గం లోని దగదర్తి మండలం నుండి కావలి రూరల్ మండలం వరకు విస్తరించి ఉన్న రైల్వే లైన్ పై రైల్వే గేట్ల స్థానంలో రైలు ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబి), రైల్ అండర్ బ్రిడ్జి (ఆర్ యుబి) లను ఏర్పాటు చేస్తామని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. బుధవారం కావలి పట్టణంలోని చౌదరి పాలెం రైల్వే గేట్, పమిడి స్కూల్ సమీపంలోని రైల్వే గేట్, కచ్చేరిమిట్ట ఫైర్ స్టేషన్ రోడ్డు మీదుగా నూతనంగా ఏర్పాటు చేయబోయే రైల్ ఓవర్ బ్రిడ్జి, పెద్దపవని రోడ్డులోని రైల్వే గేట్, బోగోలు మండలంలోని బోగోలు రైల్వే గేట్, కుమ్మరగుంట రైల్వే గేట్లను దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డివిజనల్ ఇంజనీర్ కేడిఎస్ కృష్ణ, రైల్వే సిబ్బంది తో కలిసి జోరు వర్షంలో ఎమ్మెల్యే పరిశీలించారు. స్థానిక ప్రజలు వారి సమస్యలను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏళ్ల తరబడి నిర్మాణానికి నోచుకోక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న కావలి పట్టణంలోని పెద్దపవని రోడ్డులో రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి త్వరితగతిన చర్యలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. అలాగే కచ్చేరిమిట్ట ఫైర్ స్టేషన్ రోడ్డులో రైల్ ఓవర్ బ్రిడ్జి నెలకొల్పడానికి, చౌదరిపాలెం వద్ద అండర్ పాస్, పమిడి స్కూల్ వద్ద అండర్ పాస్, కుమ్మరగుంట వద్ద అండర్ పాస్, బోగోలు వద్ద ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయడానికి, అధికారులు పరిశీలనకు రావడం జరిగిందని తెలిపారు. ప్రమాదాలను, ట్రాఫిక్ ఇబ్బందులను తొలగిస్తూ పట్టణంలోని ప్రతి ప్రాంతాన్ని అనుసంధానం చేయడానికి రైల్వే గేట్ల వద్ద ఆర్ఓబి, ఆర్ యూబి లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ప్రాంతాన్ని మరొక ప్రాంతంతో అనుసంధానం చేయడం, ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాలు నివారించడమే లక్ష్యమని అన్నారు. కావలి పెద్ద పవని ఫ్లై ఓవర్ నిర్మాణానికి రూ.62 కోట్లు అవసరమని, అదే అండర్ పాస్ నిర్మాణం అతి తక్కువ ఖర్చుతో పూర్తవుతుందని, ప్రజల ఇబ్బందులు తొలుగుతాయని తెలిపారు. అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి త్వరలో అన్ని అనుమతులు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ఈరోజు పరిశీలన జరిపిన అధికారులు త్వరలో డిపిఆర్ తయారుచేసి అనుమతులకు పంపిస్తామని చెప్పడం సంతోషకరమన్నారు. కొద్దిరోజుల క్రితమే రైల్వే డిఆర్ఎం ని కలిసి మన ప్రాంత సమస్యలు వివరించానని తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే అధికారుల పనితీరు చాలా వేగవంతంగా ఉందన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అన్ని రైల్వే గేట్లు వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జి లు నిర్మాణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, బోగోలు తహసీల్దార్ సురేష్, టీడీపీ నాయకులు గుత్తికొండ కిషోర్, రాష్ట్ర కార్యదర్శి మల్లిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, బొట్లగుంట శ్రీహరి నాయుడు, తిరివీధి ప్రసాద్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## కలిసి పనిచేద్దాం

# విపత్తును ఎదుర్కొందాం

**అప్రమత్తంగా ఉండడండి**

**చెరువులు పరిస్థితిని సమీక్షించండి**

**లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాసం**

**దేవస్థానం నుంచి వర్ష బాధితులకు ఆహారం**

**ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీ కాళహస్తి - పెన్ పవర్,డిసెంబర్ 12**



మళ్లీ తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయని. ఇప్పటికే కురిసిన వర్షాలతో మన చుట్టూ నీళ్లు ఉన్నాయని. ప్రస్తుతం కురిసే వర్షాలకు వరద మరింత పెరిగే అవకాశం ఉందని. రానున్న 48 గంటలపాటు ఈ తుఫాను తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ తెలిపిందని. ఈ విపత్తును అందరం కలిసి పనిచేసి ఎదుర్కోవడానికి సిద్ధం కావాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలునిచ్చారు. ఆ మేరకు ఆయన ఆడియో సందేశాన్ని విడుదల చేశారు. కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు. వర్షం తీవ్రత అధికంగా ఉంటుందనే వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులందరినీ అప్రమత్తం చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే కురిసిన వర్షాలతో మన చుట్టూ నీళ్లున్నాయని ఇప్పుడు కురిసే వర్షంతో వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉంటుందన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వర్ష బాధితులకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరపున ఆహారం అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే కురిసిన వర్షాలతో చెరువులు జలకళతో నిండుదనాన్ని సంతరించుకున్నాయని తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షంతో ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం వస్తోందన్నారు. ఈ పరిస్థితుల్లో చెరువుల సంరక్షణకు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువు కట్టలు తెగకుండా, బొంగలు పడకుండా ముందస్తు జాగ్రత చర్యలు చేపట్టాలన్నారు. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని ప్రజలు సాహసం చేసి దాటే ప్రయత్నం చేయొద్దని కోరారు. ఎక్కడ ఏ అవసరం వచ్చిన సాయం చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. తాను కూడా కొన్ని ముంపు ప్రాంతాల్లో పరిష్కరిస్తానన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది తమ తమ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండి తక్షణ సాయం అందించాలన్నారు. నియోజకవర్గంలో వర్ష ప్రభావంపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్, ఆర్డీవోతో సమీక్షిస్తున్నామని తెలిపారు. ఎక్కడ అవసరమైనా స్వయంగా వచ్చి సహాయ చర్యలు చేపట్టడానికి సిద్దంగా ఉన్నానని తెలిపారు. కూటమిలోని టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు కూడా వర్ష బాధితులను సహాయ సహకారాలు అందించడానికి ముందుకు రావాలని కోరారు. ఇలా అందరం కలిసి ఈ విపత్తును ఎదర్కొని ప్రజలను కాపాడడానికి సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు..!

# క్రీస్తు మార్గం అనుసరణీయం.

**చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య**

**టిడిపి మహిళా నేత దర్శి నాగేంద్రమణి**

**ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు**





**చీరాల,డిసెంబర్ 12,పెన్ పవర్**


క్రీస్తు చూపించిన మా ర్గం అనుసరణీయమని, ప్రతి ఒక్కరూ జాలి, దయ, ప్రేమ కలిగి ఉండాలని, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య అన్నారు. చీరాల మున్సిపల్ పరిధిలోని, 31 వార్డు జయంతి పేట లో, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు దర్శి నాగేంద్ర మణి ఆధ్వర్యంలో, సెమీ క్రిస్మస్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మాట్లాడు తూ, క్రీస్తు మార్గం అనుసరణీ యమని, ప్రతి ఒక్కరూ జాలి, దయ, ప్రేమ కలిగి ఉండాలన్నా రు. ఈ సందర్భంగా 300 మం ది మహిళలకు, నాగేంద్రమణి, కొండయ్య చేతుల మీదుగా చీరల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు,బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ సలగల రాజశేఖర్, పాస్టర్ చంద్రకాంత్, 31వ వార్డు కౌన్సిలర్ సల్లూరి సత్యానందం, కాకి అలెగ్జాండర్, టిడిపి పట్టణ అ ధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరా వు, కౌన్సిలర్ ఉల్లిపాయల సు బ్బయ్య, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి డేటా నాగేశ్వరరావు, విజయ భాస్కర్ రెడ్డి,యంద్రపాటి సునీ ల్, పండ్లూరి శరత్, ఈసర్లఅశో క్ బాబు, మాజీ కౌన్సిలర్ శీలం శ్యామ్, దళితనాయకుడు కోటి దాసు, దర్శి చైతన్య, గంజి పు రుషోత్తం, కాగిత ఆంటోనీ, ఉ ప్పు శాంతమ్మ, గొట్టిపాటి కు మార్ బాబు,గొట్టిపాటి ఎడ్విన్, 31, 32 ,33 వార్డుల దళిత క్రైస్తవులు, తాము శాసన స భ్యులు కొండయ్య పరిపాలన విధానం నచ్చి, కొండయ్య కు అండగా ఉంటామని, నియోజ కవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కొండయ్య చేస్తున్న కృషిని, కొనియాడారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంగోలులో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 38వ షోరూమ్

**ఒంగోలు పెన్ పవర్ డిసెంబరు 12న**

ఒంగోలులో ఆధునిక జీవనశైలినీ మేళవించి అన్ని తరాల అభిరుచులనూ ప్రతిబింబించే సరికొత్త వస్త్ర జగత్తు సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 38వ షోరూమ్‌ను కర్నూలు రోడ్, ఒంగోలులో సినీ నటి శ్రీలీల చేతుల మీదుగా ప్రారంభించారు.ముఖ్య అతిథులుగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ ఒంగోలు మేయర్ గందాడ సుజాత,48వ డివిజన్ కార్పొరేటర్ వేమూరి భవాని విచ్చేసిసౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారి 38వ షోరూమ్‌ను శుభారంభం చేశారు.ఈ విశేష కార్యక్రమం కలకాలం గుర్తుండిపోయేలా, వస్త్రప్రియులు ఆనందించేలా, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు తమ ప్రత్యేకతను చాటి చెప్పారు. విస్తారమైన ఈ షోరూమ్ సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ బ్రాండ్ తాలూకు అంకితభావానికి, ప్రత్యేకతకు గుర్తుగా కొనుగోలుదారులను అలరిస్తోంది వివాహాది శుభకార్యాలు మొదలుకుని, ప్రత్యేక పర్వదినాలవరకు అన్ని తరాలను,తరగతులను అలరించే లక్షలాది వైవిధ్యభరిత వస్త్రశ్రేణి ఇక్కడ అందుబాటులో ఉండటం విశేషం.ఈ శుభ సందర్భాన్ని ప్రతిబింబిస్తూ,స్థానికులకు సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ సంస్థ డైరెక్టర్లు సురేశ్ సీర్ణ,అభినయ్,రాకేశ్,కేశవ్ స్వాగతం పలికారు అదే సమయంలో ఒంగోలు పరిసర ప్రాంత వస్త్రప్రియుల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని విశేష సేవలు అందిస్తున్న సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ వారి అంకిత భావాన్ని ప్రశంసిస్తున్న కొనుగోలుదారులందరికీ సంస్థ డైరెక్టర్లు తమ హృదయపూర్వక కృతజ్ఞతలను,సంతోషాన్నీ వ్యక్తం చేశారు. సంస్థ డైరెక్టర్ సురేశ్ శీర్ణ మాట్లాడుతూ ఒంగోలులో మా సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 38వ షోరూమ్‌ను శుభారంభం చేయడం మాకెంతో ఆనందదాయకం. ఒంగోలు వాసులు కోరుకునే నాణ్యతకు, నవ్యత్వానికీ పెద్దపీట వేసి, వారి అభిరుచులను అడుగడుగునా ప్రతిబింబించే వైవిధ్యభరిత వస్త్రశ్రేణిని, షాపింగ్ అనుభూతిని ఒకేచోటకు తీసుకురావటం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాం అన్నారు. సంస్థ మరో డైరెక్టర్ అభినయ్ మాట్లాడుతూ రాబోయే క్రిస్మస్, నూతన సంవత్సర,సంక్రాంతి పండుగలకు,భారతీయ సంప్రదాయ








కలెక్షన్లకు తమ షోరూమ్ విశేషమైన కేంద్రంగా, ఆకర్షణీయ షాపింగ్ గమ్యస్థానంగా కొనుగోలుదారులు తప్పక అభిమానిస్తారన్నారు. స్థానిక వస్త్రాభిమానులను స్వాగతిస్తూ మరో డైరెక్టర్ రాకేశ్ మాట్లాడుతూ ఒంగోలులోనే అతిపెద్ద షోరూమైన మన సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో అన్ని రకాల వస్త్రాలు- ధరలోనూ,నాణ్యతలోనూ, వస్త్రప్రియుల అభిరుచులను ప్రతిబింబిస్తూ,వారిని అలరించడంలో తమదైన ప్రత్యేకతను కలిగి ఉన్నాయని,ముఖ్యంగా అన్నిరకాల ఆదాయవర్గాల వారికీ అందుబాటులో ఉండటం వీటి ప్రత్యేకత అన్నారు.

సంస్థకు చెందిన డైరెక్టర్ కేశవ్ మాట్లాడుతూ వైవిధ్యభరితమైన వస్త్రాలను కోరుకునే వారి కోసం సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 38వ షోరూమ్‌ను శుభారంభం చేయటం తమకు గర్వకారణం,ఆనందకరం. అన్నారు.స్థానిక కొనుగోలుదారుల నుంచి లభిస్తున్న ప్రోత్సాహం సంతోషదాయకం.వారు కోరుకునే ప్రతి వెరైటీని అందించేందుకు తాము ఆసక్తితో ఎదురు చూస్తున్నామన్నారు. కర్నూల్ రోడ్,ఒంగోలులో అనేక ప్రత్యేకతలు కలిగిన సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ వారి ఈ 38వ షోరూమ్‌ను సందర్శించిన ప్రతి ఒక్కరూ- సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ తమ శాఖలను విస్తరించటంతోబాటుగా రీటైల్ రంగంలో ధర,నాణ్యతలకు సంబంధించిన సరికొత్త, సమున్నత ప్రమాణాలను సైతం పెంపొందిస్తూ,నేతృత్వ లక్షణాలతో అగ్రగామిగా నిలుస్తోందని. వివాహాది శుభాకార్యాలకు,విశేష పర్వదినాలకు వస్త్రాభిమానులకు ఇది వినూత్న గమ్యం కాగలదని ప్రశంసించారు.

# ఎమ్మెల్యేల పనితీరుపై లోకేష్ రహస్య సర్వే

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం నెల్లూరు, బాపట్ల డిసెంబర్ 12:**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయింది. ఈ క్రమంలో ప్రజల స్పందన ఎలా ఉంది?, ఆరు నెలల పాలన పై సంతృప్తిగా ఉన్నారా?, ఎమ్మెల్యేలను ఏ మేరకు విశ్వసిస్తున్నారు?. వారి పనితీరు ఎలా ఉంది?, ఎమ్మెల్యేలు ప్రజలకు చేరువ అవుతున్నారా.. దూరంగా ఉన్నారా?.. వంటి విషయాలపై తెలుసుకునేందుకు టీడీపీ అధిష్ఠానం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ మేరకు నియోజకవర్గాల్లో రహస్య సర్వే మొదలైంది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు కొంత మంది సభ్యులు బృందంగా ఏర్పడి జిల్లాలోని నియోజకవర్గాల్లో సమగ్ర సర్వే చేస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా ఎమ్మెల్యేల పనితీరుపైనే దృష్టి పెట్టి అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సర్వే ఆధారంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరు నెలల పాలనలో ఎమ్మెల్యేల పనితీరుపై ప్రోగ్రెస్ కార్డు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ సర్వే తో ఎమ్మెల్యేలు పాసా.. ఫెయిలా తేలిపోనుంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర పాలన వ్యవహారాలను చక్కదిద్దుతూనే అభివృద్ధిని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఎంతో కష్టపడి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చామని ఎమ్మెల్యేలు అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తే సహించేది లేదని మొదట్లోనే సీఎం హెచ్చరించారు. ఇసుక, మద్యం, భూ కబ్జాలు, దౌర్జన్యాలు వంటి వాటికి దూరంగా ఉండాలని, ప్రజలకు చేరువై వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆదేశించారు. మీ పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, అన్ని విభాగాల నుంచి నివేదికలు తెప్పించుకోవడం జరుగుతుందని ఆయన ఇదివరకే చెప్పారు. ఆరు నెలల పదవీకాలం తర్వాత ఎమ్మెల్యేల పనితీరుపై ప్రోగ్రెస్ కార్డు



ఇస్తానని ఎమ్మెల్యేలతో జరిగిన మొదటి సమావేశంలోనే స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఈనెల 12 తో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయింది. దీంతో ఎమ్మెల్యేల పనితీరుపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం సర్వే చేపట్టింది. రాష్ట్రమంతటా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం సర్వే చేపట్టినట్లు సమాచారం. గత 15 రోజులుగా సర్వే జరుగుతున్నట్లు టీడీపీ శ్రేణులు చెబుతున్నాయి. ప్రధానంగా ఇటీవల కొన్ని నియోజకవర్గాల్లో నేతల మధ్య చోటు చేసుకున్న విభేదాలు, వివాదాలు ప్రభావం ఎలా ఉంది అనే దానిపై కూడా ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోంది.

### ఎందుకు వ్యతిరేకత మొదలైంది?

ప్రభుత్వం వచ్చి ఆరు నెలల కాలంలోనే కొంతమంది ఎమ్మెల్యేల పనితీరు వివాదాస్పదంగా మారింది. అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నాయకత్వాన్ని సమర్థిస్తూనే క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేల పనితీరును సొంత పార్టీ శ్రేణులే వ్యతిరేకిస్తున్నాయి. ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వేలో ఈ విషయం స్పష్టంగా తెలుస్తోందని సమాచారం. టీడీపీని అధికారంలోకి తెచ్చేందుకు తాము తీవ్రంగా శ్రమించామని, కానీ ప్రస్తుత ఎమ్మెల్యేలు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. రెవెన్యూ, మున్సిపాలిటీ,పోలీస్, రేషన్ బియ్యం, పంచాయతీరాజ్ ఇలా ఒక్కో సెక్షన్ కు ఒక నేతను ఇంఛార్జిగా నియమించి వారి ద్వారానే వ్యవహారాలన్నీ చక్కబెడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై ఇప్పటికే కొంతమంది టిడిపి నేతలు అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే ఓకే చెప్పాలంటే ఆయన అనుచర నేతకు కప్పం కట్టాల్సిందే. తాము నిజాయితీపరులం అని చెప్పుకునే పలువురు ఎమ్మెల్యేలు కమిషన్లు ఆశిస్తున్నట్లు సొంత పార్టీ నేతలే బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇలా ఎవరికి వారు ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా వ్యవహరిస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజలు, పార్టీ నేతలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో సాగుతున్న రహస్య సర్వేతో నేతల బండారం బయటపడే అవకాశం ఉంది. ప్రస్తుత సర్వే ఆధారంగానే సీఎం చంద్రబాబు త్వరలో ఎమ్మెల్యేలతో నిర్వహించే సమావేశంలో వారి పనితీరుపై నివేదిక ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ ప్రస్తుత సర్వే నేతల గుండెల్లో గుబులు రేపుతోంది.

## మూడో రోజు కూడా రాళ్లపాడు ప్రాజెక్టు వద్దకు ఎమ్మెల్యే ఇంటూరి

### గేటు మరమ్మత్తులు నిమిత్తం ప్రత్యేక నిపుణుల బృందం రాక





**లింగసముద్రం పెన్ పవర్, డిసెంబర్ 12**

మండలంలోని రాళ్లపాడు ప్రాజెక్టు వద్దకు వరుసగా మూడవరోజు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ తో కలిసి పరిశీలించారు. కుడి కాలువ గేటు మరమ్మత్తు కోసం జరుగుతున్న పనులను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కి నిపుణుల బృందం జరుగుతున్న పనితీరును ఎమ్మెల్యే కి వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో గేటు మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని నిపుణుల బృందానికి ఎమ్మెల్యే కోరారు.

## రైతులను చిన్నచూపు చూస్తున్న విద్యుత్ శాఖ డిఈ

### ఆగ్రహం వ్యక్తం చేసిన రైతు జేవిఆర్





**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 12**

పట్టణంలోని చేపల మార్కెట్ ముందు ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయం లో ఉండే డిఈ దర్పం మాములుగా లేదని రైతుల సమస్యలను వినే ఓపిక కూడా లేదని వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన యువ రైతు జిల్లెల్లమూడి వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కరెంటు సమస్యలపై మాట్లాడటానికి డీఈ దగ్గరికి వెళ్ళగా ఒక్కరితోనే మాట్లాడుతానని చెప్పటం డి ఈ నిర్లక్ష్యానికి తార్కానమని అన్నారు. ఎప్పుడు మా వెంకటాద్రి పాలెం రైతులను ఈ కరెంటు అధికారులు చిన్నచూపు చూస్తూనే ఉన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా కాలం నుండి మా వెంకటాద్రి పాలెం కు పొలాలకు ఇచ్చే త్రీ పేస్ పవర్ సరిగ్గ ఇవ్వడం లేదు అని అన్నారు. ఎన్నోసార్లు మా బాధను సోషల్ మీడియా వేదికగా అందరి దృష్టికి కూడ తెచ్చాము అని అన్నారు. మాకు ఎండలు ఎక్కువ కాచినా లేదా అధిక వర్షాలు కురిసి బావులు ఊట పారుతున్న ఈ రెండు సందర్భంలలో తప్పనిసరిగా కరెంటు కావాలి. కొంతమంది రైతులు గురువారం మా దృష్టికి తీసుకొచ్చారు, నిన్న మధ్యాహ్నం నుండి మనకు కరెంటు లేదు అని, విషయం చెబుదాం అని డి ఈ కి ఫోన్ చేశాము. ఆఫీస్ కు రండి అని చెప్పారు. పనులు మానుకొని కార్యాలయం కు వెళ్ళాము. డి ఈ ని కలుద్దాం అని కార్యాలయం చేరుకొనే సరికి డి ఈ ఫోన్ మాట్లాడుతున్నారు వేచి ఉన్నాము, ఆ సమయం లో రైతులను చిదరించుకుంటున్నారు. డి ఈ అసిస్టెంట్ డి ఈ ఫోన్ మాట్లాడి రూము లో వెళ్ళినతరువాత తన అసిస్టెంట్ వచ్చి, ఒక్కరిని మాత్రమే డిఈ లోపలికి రమ్మంటున్నారు అన్నారు. కాదు అందరం కలుస్తామని చెప్పాము. వారు ఒప్పుకోమని చెప్పే సరికి నిరాశతో వెనుదిరాగాల్చి వచ్చింది అని అన్నారు. రెండు నెలలు అయింది ఒక రైతు తన ట్రాన్స్ఫార్మర్ కాలిపోయింది అని ఇప్పటికి దిక్కులేదు అని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులకు రైతులతో మాట్లాడలేనంత గర్వం పనికిరాదు అని వెంకటేశ్వర్లు అన్నారు.

## పర్యావరణ పరిరక్షణయే విద్యార్థుల ప్రధాన లక్ష్యం

### - ఏ.కే.యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి
### - ఎన్.ఎస్.ఎస్ ఆద్వర్యంలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం




**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం డిసెంబర్ 12**

పర్యావరణ పరిరక్షణయే విద్యార్థుల ప్రధాన ధ్యేయమని, ఇందు కోసం యువతీ యువకులైన విద్యార్థులు మొక్కల పెంపకాన్ని ఒక లక్ష్యంగా చేసుకుని ముందుకు వెళ్లాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రాంగణంలో ఎన్.ఎస్.ఎస్ ఆద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి కొబ్బరికాయ కొట్టి మొక్కలు నాటే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వి.సి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి,ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ తదితరులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను మనం నాటినట్లయితే అవి మన ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన ప్రాణవాయువును అందించడమే కాకుండా మానవాళి మనుగడకు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు ప్రధాన భూమిక పోషిస్తాయని అన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరూ చిన్నా పెద్దా అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక బృహత్తర కార్యక్రమం లాగా చేపట్టి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు, ఆంధ్ర కేసరి యూనివర్శిటీ లోని ఎన్.ఎస్.ఎస్. సమన్వయ కర్త డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ యువకులైన విద్యార్థులు,ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రామాల లోనూ,పట్టణాల లోనూ, నగరాల లోనూ విరివిగా చేపట్టి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వి.సి.ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు,ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, డాక్టర్ ఈతముక్కలతో బాటు విద్యార్థినీ విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు,బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వీర జవాన్ సుబ్బయ్య మృతికి ఘన నివాళి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా




**ఒంగోలు పెన్ పవర్ డిసెంబర్ 12**

భరతమాత ముద్దుబిడ్డ దేశ రక్షణ కోసం గత 23 సంవత్సరాలుగా సైన్యంలో వివిధ హోదాల్లో పనిచేస్తూ జమ్మూ కాశ్మీర్ లో విధులు నిర్వహిస్తూ తీవ్రవాదులు అమర్చిన ల్యాండ్ మైన్ నుండి తన తోటి సైనికులు 30 మంది ప్రాణాలు కాపాడి అమరుడైన ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కంభం మండలంలోని రావిపాడు గ్రామానికి చెందిన వరికుంట సుబ్బయ్య మృతికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తుందని,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా గురువారంఒక ప్రకటనలో తెలిపారు.మృత్యువులోనూ తన తోటి వారినీ ఆదుకోవాలని ధైర్య సాహసాలను ప్రదర్శించి వారినీ అప్రమత్తం చేసి 30 మంది ప్రాణాలను కాపాడిన సుబ్బయ్యకు కేంద్ర ప్రభుత్వం పరమ వీర చక్ర అవార్డు ఇవ్వాలని,ఒక సామాన్య రైతు కుటుంబమైన ఆ కుటుంబానికి,వారి భార్య బిడ్డలకు,వారి తల్లిదండ్రులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇదోదికం గా ఆర్థికంగా రెండు కోట్ల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని వారి పిల్లల చదువుకు అయ్యే ఖర్చును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా భరించాలని, సుబ్బయ్య సతీమణికి స్పెషల్ పెన్షన్ ఇవ్వాలని ఐదు ఎకరాల వ్యవసాయ భూమిని అలాగే వారు కోరుకునే చోట ఐదు సెంట్ల ఇళ్ల స్థలాన్ని,ఇంటిని నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని షేక్ సైదా తెలిపారు.

## సీనియర్ జర్నలిస్టు బాషా ను పరామర్శించిన కేజేడబ్ల్యుఏ యూనియన్ నాయకులు

### స్పందించిన డాక్టర్ సాకేత్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కేజేడబ్ల్యుఏ యూనియన్

**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 12**

గుడ్లూరు మండలంలో సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న బాషా కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆ విషయం కేజేడబ్ల్యుఏ యూనియన్ తెలుసుకొని బాషా ని సమస్యను అడిగి కందుకూరులోని కోటారెడ్డి హాస్పిటల్ కు తీసుకుని వెళ్లారు. అతని ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ సాకేత్ ను అడిగి బాషా ఆరోగ్య పరిస్థితి మెరుగుపరిచేలా సహాయం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన డాక్టర్ సాకేత్ కు సీనియర్ జర్నలిస్టు బాషా ఆరోగ్య పరిస్థితి మెరుగయ్యేలా సహాయం చేస్తామన్నారు. సానుకూలంగా స్పందించిన డాక్టర్ సాకేత్ కు యూనియన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాషాకు యూనియన్ సహాయ సహకారాలు అందిస్తుందని ధైర్యం చెప్పారు. బాషాను పరామర్శించిన వారిలో కే జే డబ్ల్యు ఏ యూనియన్



అధ్యక్షులు యర్రంశెట్టి ఆనందమోహన్, గౌరవ అధ్యక్షులు నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్ గౌడ పేరు రాము, కోశాధికారి చక్కావెంకట కేశవలు ఉన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## సాగునీటి సంఘాలకు 14న ఎన్నికలు

- ఎన్నికల అధికార్లను నియమించిన తహసీల్దార్ ప్రసాద్.



**కొయ్యూరు,పెన్ పవర్ డిసెంబర్12:** ఈ నెల 14న జరగనున్న 8 సాగునీటి సంఘాలకు ఆయా పంచాయితీల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు కొయ్యూరు తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయం లో ఎన్నికల నిర్వహణ పై సంబధిత రెవిన్యూ, ఎన్నికల అధికార్లను నియమించినట్టు ఆయన తెలిపారు. మండల పరిధిలో కించవానిపాలెం (రిజర్వాయర్) తో పాటు గంగవరం, కొయ్యూరు,రామన్నపాలెం, గుడ్లపల్లి, సింగవరం, లుబర్తి, శరభన్నపాలెం, పంచాయితీల పరిదిలో నిర్వహించే సాగునీటి సంఘాలకు మండల స్థాయి ఎన్నికల నిర్వహణ అధికార్లును నియమించి వారితో తగిన ప్రభుత్వ అదేశాలు ప్రకారం నిబంధనలు తో సజావుగా జరపాలని ఎటువంటి ఒత్తిడిలు, వివాదాలకు తావివ్వకుండా జరపాలని ఈ ఎన్నికల అధికార్లుకు జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలలో తెలియజేసినట్లు తహసీల్దార్ ప్రసాద్ వివరించారు. 14 న జరిగే సాగునీటి ఎన్నికలు నిర్వహణకు సంబందించి ఫారం - ఏ, ఫారం - బి విడుదల చేసినట్టు తెలిపారు. మండలపరిధిలో జరిగే 8 సాగునీటి సంఘాలకు 576 మంది ఓటర్లు (రైతులు) ఉండగా వీరిలో 368 మంది పురుషులు,208 మంది మహిళలు తమ ఓటును వినియోగించుకోవాల్సి ఉందన్నారు. ఈ సాగునీటి సంఘాల ఎన్నికల కోసం నియమించిన నోడల్ (ప్రత్యేక) అధికారులుగా మండల స్థాయి అధికార్లు సాయి కృష్ణ (అర్డబ్ల్యూ ఎస్), రాంబాబు (ఎంఈఓ), విజయకుమారి (సిడిపిఓ), కుమారస్వామి (డి టి), గోవింద్ (హౌసింగ్ఏఈ), ఉమాదేవి (ఏఒ), శ్రీవిద్య (ట్రైబల్ వెల్ఫేర్) లను నియమించినట్టు తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు.

## అలరించిన దేవీ సుస్వరాలు



**విశాఖ దక్షణం,పెన్ పవర్,డిసెంబర్ 12** :దేవి సుస్వరాలు నీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం అల్లూరి విజ్ఞాన కేంద్రం లో నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరిం చింది. కార్యక్రమాన్ని సోషల్ మీడియా స్టేట్ చైర్మ న్ సన్ మూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఏ శ్రీదే వి నిర్వహణలో జరిగిన ఈ సంగీత విభావరి లో అలనాటి ఆణిముత్యాలను నగరానికి చెం దిన గాయని గాయకులు వినిపించారు. హుషా రైన యుగళగీతాలతో కళాకారులు తమ ప్రతిభ ప్రదర్శించారు. ఈ విభావరి లో గాయని గాయ కులు అమ్మాజీ రావు, ఎన్ వి ఆర్ మూర్తి, సింగ్, సూర్య ప్రకాష్, జగన్మోహన్, అరుణకుమార్, పద్మనాభం, భాగ్యలక్ష్మి, మాధురి, మను,పావ ని, సుజాత,రంజిత, రమణి, యాంకర్ లక్ష్మి స్వరూప, ఆక్వా కన్సల్టెంట్ జి త్యాగరాజు, లెఫ్టినెంట్ లోకేష్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా వైయస్సార్ కాంగ్రెస్

- జిల్లా కేంద్రాల్లో నిరసనలు
- గోడపత్రికలు విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే గణేష్




**నర్సీపట్నం, పెన్ పవర్ (డిశెంబర్ 12)** :కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేసిందని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆరోపించారు. ఈ నెల 13న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు నిర్వహించే అన్నదాతకు అండగా వైసీపీ కార్యక్రమం పోస్టర్లను గురువారం ఉదయం క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు తెలుగుదేశం అధికారంలోకి వస్తే రైతు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని చెబితే చంద్రబాబును నమ్మి గెలిపించారన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రుణాలు కాదు పంట రుణాలని మాట మార్చారన్నారు. మళ్లీ పంట రుణాలు కూడా కాదు, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అని చెప్పి ఇంట్లో ఒకరికి మాత్రమే మాఫీ చేస్తామని, ఆ ఒకరికి కూడా లక్షా యాభై వేలు మాఫీ చేస్తామని చెప్పారన్నారు. లక్షా యాభై కూడా ఐదు దఫాలుగా ఇస్తామని రైతాంగాన్ని మోసం చేశారన్నారు. కానీ జగన్మోహన్రెడ్డి 2019 ఎన్నికల ముందు అర్హులైన ప్రతీ రైతుకు ఏటా రూ.12500 నాలుగు దఫాలుగా ఇస్తామని చెప్పారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత 12500 చాలదు 13500 ఇస్తామని చెప్పి, ఐదు దఫాలుగా అందించారని గుర్తు చేశారు. 2024 ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.20వేలు ఇస్తామని చంద్రబాబు చెప్పారని, కానీ ఇప్పటికీ ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. దీనికి నిరసనగా రేపు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కలెక్టర్ లకు వినతిపత్రాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. నర్సీపట్నం నుంచి వందలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు వెళ్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసిపి నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, రుత్తల యర్రాపాత్రుడు, గొలుగొండ జడ్పీటీసీ సుర్ల గిరిబాబు, గొలుగొండ ఎంపిపి గజ్జలపు మణికుమార్, నర్సీపట్నం ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, మాకవరపాలెం మండల నాయకులు రుత్తల సర్వేశ్వరరావు, బయపురెడ్డి గణమ్మ, మాకిరెడ్డి రామకృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 14న నీటి సంఘాలకు ఎన్నికలు




**కాజులూరు,పెన్పవ్,డిసెంబర్12**ఃమండల పరిధిలోని శలపాక, గొల్లపాలెం, పెనుమళ్ల,కాజులూరు,మంజేరు ,కోలంక,పల్లిపాలెం,తదితర గ్రామాల సాగునీటి సంఘాల ఎన్నికలు 14వ తేదీ శనివారం నిర్వహించనున్నట్లు తహశీల్దార్ ఎల్.శివకుమార్ గురువారం మీడియాకు తెలిపారు.ఇప్పటికే నీటి సంఘం ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదలచేసి,ఆయా గ్రామాల సచివాలయాల వద్ద,ఓటర్ల జాబితా విడుదల చేయడం జరిగిందని ఎలక్షన్ అధికారి ఆర్.డబ్యూ ఎస్ జేఈ రూప తెలిపారు.మండలంలోని 8 నీటి సంఘాలకు సంబంధించి,అలాగే డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఎన్నిక కూడా అదేరోజు ఎలక్షన్ నిర్వహించడం జరుగుతోందన్నారు.డీసీ కి సంబంధించి కాజులూరు మండల పరిధిలోని ఆరు గ్రామాల నీటి సంఘం డైరెక్టర్లు ఓటు హక్కును కలిగి ఉంటారని పేర్కొన్నారు. కావున 14 వ తేదీన పోటీ చేయాలనుకునే అభ్యర్థులు అదేరోజు ముందుగా నామినేషన్ వేయాల్సి ఉంటుందన్నారు.నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని ఆర్.ఐ పి.వేగేశ్వరరావు వివరించారు.మండల పరిధిలోని శలపాక, గొల్లపాలెం, మంజేరు, కాజులూరు,పెనుమళ్ల,దుగ్గుదూరు,గ్రామాలు కాజులూరు డీసీ పరిధిలోకి రానున్నాయి. కావున ఎన్నికలు సజావుగా జరిగేందుకు సంబంధిత రైతులు, అభ్యర్థులు సహకరించాలని రెవెన్యూ అధికారులు సూచించారు.శలపాక నీటి సంఘం అధ్యక్షుల రేస్లోను,కాజులూరు డీసీ రేస్లో తాడి రామారెడ్డి పేరు ప్రస్ఫుటంగా వినిపిస్తోంది.అలాగే నీటిసంఘం అధ్యక్షుల రేస్లో పోటీ పడేందుకు గరగ అర్జిబాబు,దేగల బద్రి,పితాని సూరసేను, పిచ్చుకుల రవికృష్ణ తదితరులు సిద్ధంగా ఉన్నట్లు రైతలు తెలిపిన సమాచారం.ఏది ఏమైన శలపాక నీటి సంఘం ఎన్నికలు రసవత్తరంగా జరగనున్నట్లు మండలంలో హాట్ టాపిక్ నడుస్తోంది.ఎన్నిక ప్రచారానికి సమయంలేదు.దీంతో కూటమి అభ్యర్థులు ఎవరిని గద్దెనెక్కించనున్నారో రైతుల్లో అయోమయం నెలకొంది.ఈ కార్యక్రమంలో వీఆర్వో ఎస్ వి గనికమ్మ, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ కె.సూరిబాబు, తాడి రామారెడ్డి, గోవిందు రెడ్డి,దేగల భద్రి, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి





**కాజులూరు,పెన్పవ్,డిసెంబర్12**ఃమండల పరిధిలోని నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను స్థానిక రైతులు,భూ యజమానులు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు ఎల్.శివకుమార్ సూచించారు.గురువారం పల్లిపాలెం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు సంబంధించి వివిధ సమస్యలకు సంబంధించి 14 అర్జీలు రావడం జరిగిందన్నారు.వీటిలో ఎక్సెటెంట్ ఏరియేషన్-3,సబ్ డివిజన్-3,మ్యూటేషన్ -5,పట్టాదార్ నేమ్ కరక్షన్-1,హస్ సైట్-1 మొత్తం 14 మంది అర్జీలు పెట్టడం జరిగింది.వాటిలో కొన్ని సమస్యలను పరిశీలించి పరిష్కరించడం జరిగిందన్నారు.మిగిలినవి కూడ వారికి ఇచ్చిన గడువలోపు పరిష్కరించడం జరుగుతోందని తహశీల్దార్ పేర్కొన్నారు.మీ గ్రామాల్లో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులు తప్పని సరిగా మీ భూ సమస్యలు పరిస్కరించుకోవాలని తహశీల్దార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డపాటి భాస్కరరావు,రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శి ,స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోటిపల్లి సోమేశ్వర స్వామి హుండీ లెక్కింపు.



**కె గంగవరం పెన్ పవర్ డిసెంబర్ 12:** కె గంగవరం మండలం కోటిపల్లి శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి ఆలయంలో బుధవారం దేవాదాయ ధర్మదాయ శాఖ రామచంద్రపురం ఇన్స్పెక్టర్ ఆర్ బాలాజీ రాంప్రసాద్, కార్య నిర్వహణ అధికారి ఏపీ యువ శంకరం ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది లెక్కింపు జరిపారు. తొమ్మిది నెలల కాలానికి హుండీ ఆదాయం 3,28,836/-రూపాయలు వచ్చాయి. గత సంవత్సరం కన్నా 41,121/-రూపాయల ఆదాయం పెరిగిందని ఆలయ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పప్పుల సాయిబాబు సుభాష్ సేవ సమితి వివిధ ఆలియాల సిబ్బంది పాల్గొన్నారు.

## సోమేశ్వరస్వామి ఆలయం వద్ద పూజ సామాగ్రి విక్రయ షాపుల వేలం.



**కె గంగవరం పెన్ పవర్ డిసెంబర్ 12:** కె గంగవరం మండలం కోటిపల్లి శ్రీ ఛాయా సోమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో తాత్కాలిక షాపులను ఏర్పాటు చేసుకుని కొబ్బరికాయలు, పూజ సామాగ్రి అమ్ముకొనుటకు, కొబ్బరి చెక్కులను తీసుకొనుటకు ఒక సంవత్సరం కాలానికి బహిరంగ వేలం నిర్వహించారు. కొబ్బరికాయలు, పూజ సామాగ్రి అమ్ముకోవడానికి షాపులను 4,02,000/-రూపాయలకు, ఆలయం లోపల కొబ్బరి చెక్కలను తీసుకొనుటకు1,65,000/-రూపాయలకు నిమ్మని శేషాద్రిని హెచ్చు పాటదారుగా ఖరారు చేసినారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పాట ఆదాయం పెరిగినట్టు ఆలయ ఈవో జే. భీమశంకరం తెలిపారు.

## దివ్యాంగురాలిపై ఫీల్డు అసిస్టెంట్ అత్యాచారయత్నం

**కరప, పెన్ పవర్, డిసెంబర్ 12:** స్నేహితుడిని సినిమాకెళదామని పిలవడానికెళ్లి, ఇంట్లో ఒంటరిగా ఉన్న దివ్యాంగురాలిపై ఒక ఫీల్డు అసిస్టెంట్ లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన కరప మండలం వేములవాడలో జరిగింది. పోలీసులు తెలిపిన కథనం మేరకు వేములవాడ గ్రామానికి చెందిన ఫీల్డుఅసిస్టెంట్ మట్టపర్తి వీరబాబు ఈ నెల 11వ తేదీన రాత్రి 9 గంటల సమయంలో తన స్నేహితుడిని సినిమాకెళదాం వస్తావా అడిగాడు. ఇంటివద్ద మాఅక్క ఒక్కర్తే ఉంది రానని చెప్పి వెళ్లిపోయాడు. ఇదే అదునుగా భావించిన వీరబాబు తన స్నేహితుడి ఇంటికెళ్లాడు. మానసికస్థిమితంలేని దివ్యాంగురాలు ఒక్కర్తే ఉంది. తల్లిదండ్రులు పనులు నిమిత్తం బయటకు వెళ్లారు. వీరబాబు దివ్యాంగురాలిపై అత్యాచారం చేసేందుకు ప్రయత్నిస్తుండగా అదేసమయంలో నిందితుడి స్నేహితుడు పిన్నితో కల్సి ఇంటికి వచ్చేసరికి తలుపులు వేసి ఉండటంతో గట్టిగా కొట్టారు. వీరబాబు తలుపులుతీసి పారిపోయాడు. ఈవిషయం తెలుసుకున్న బాధితురాలి తల్లి గురువారం సాయంత్రం కరప పోలీసుస్టేషన్కు వచ్చి, ఫిర్యాదు చేశారు. కరప ఎస్ఐ టి.సునీత బాధితురాలి నుంచి స్టేట్మెంట్ తీసుకుని చికిత్సకోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి పంపించారు. ఈమేరకు కరప ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామాల్లో సమస్యలు గుర్తించాలి... వాటిని అధికమించాలి...!

- ఎల్.ఎస్.డి.జిపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభం

**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్12:** పేదరికానికి కారణమైన, వ్యక్తిగత, సామాజిక అభివృద్ధికి నిరోధకాలను గుర్తించి వాటిని అధికమించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు అభిప్రాయపడ్డారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ అధ్యక్షతన ఎల్ ఎస్ డీజీ పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజైన గురువారం శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమేష్ మాట్లాడుతూ - స్థానికంగా పేదరికాన్ని నిర్మూలించేందుకుగాను, అభివృద్ధిని సాధించేందుకుగాను ప్రజలు మూఢనమ్మకాలను, కుల వివక్షను, అంటరానితనాన్ని విడనాడాలన్నారు. దీనివలన ఆర్థిక అసమానతలు తగ్గి పేదరికం నిర్మూలించబడే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామాలలో అక్షరాస్యత పెరిగితే యాధృచ్ఛింగానే నిరాక్షరాస్యత, మూఢనమ్మకాలు, వివక్ష, అంటరానితనం తగ్గుముఖం పడతాయన్నారు. విద్యతోపాటు పిల్లల పట్ల, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఏది ఏమైనా ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉంటే, పేదరికం తగ్గుముఖం పడుతూ, అభివృద్ధిని సాధించే వీలుంటుందన్నారు. గ్రామాలలో మౌలిక వసతులకు కూడా ప్రాధాన్యత నివ్వాలన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ విజయకుమారి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్, వెలుగు ఏపిఎం సాధన, ఏవో బాల మురళీకృష్ణ, పలువురు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ అభ్యర్థులలో లోకేష్ మార్క్..



**కాకినాడ, డిసెంబర్ 12, పెన్ పవర్:** రాష్ట్రంలోని అధికార టీడీపీలో రాజ్యసభ స్థానాల భర్తీ తరువాత లుకలుకలు నెలకొన్నాయి. పార్టీలోని సీనియర్లకు మొండి చెయ్యి దక్కడంపై అసంతృప్తితో ఉన్నారు. టీడీపీ రాజ్యసభ స్థానాన్ని నిన్నకాక మొన్న పార్టీలోకి వచ్చిన సానా సతీష్‌కు కట్టబెట్టడంపై ఆ పార్టీలో నేతలు గరంగరంగా ఉన్నారు. మరోవైపు కొంత మంది నేతలు సానా సతీష్‌పై ఉన్న కేసుల విషయాలను ప్రస్తావిస్తున్నారువైసీపీకి చెందిన బీదా మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ, ఆర్.కృష్ణయ్య తమ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో ఆ రాజ్యసభ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీలో ఉన్న బలాబలాలను బట్టి ఈ మూడు స్థానాలు అధికార టీడీపీ కూటమికే వస్తాయి. అందులో భాగంగానే కూటమిలోని మూడు పార్టీల మధ్య చర్చోపచర్చలు అనంతరం టీడీపీ రెండు, బీజేపీకి ఒక స్థానం కేటాయించారు. జనసేనకు రాజ్యసభలో స్థానం దక్కలేదు. దీంతో జనసేన నేత నాగేంద్రబాబుకు రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించేందుకు అంగీకరించారు.కూటమి పార్టీల మధ్య ఒప్పందం కుదరడంతో టీడీపీ నుంచి బీదా మస్తాన్ రావు, సానా సతీష్‌ను, బీజేపీ నుంచి ఆర్.కృష్ణయ్యను రాజ్యసభ అభ్యర్థులుగా ప్రకటించారు. అయితే నాలుగో అభ్యర్థి ఎవరూ లేకపోవడంతో ఈ ముగ్గురు దాదాపుగా ఏకగ్రీవం అయిపోయినట్లే. ఏకగ్రీవం అయినట్లు అధికారికంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటిస్తుంది. అయితే ఈ ముగ్గురులో ఇద్దరు వైసీపీ నుంచి టీడీపీ, బీజేపీలో చేరిన వారికే మళ్లీ టిక్కెట్లు ఇచ్చారు. బీదా మస్తాన్ రావు వైసీపీ నుంచి టీడీపీలో చేరగా, ఆర్. కృష్ణయ్య వైసీపీ నుంచి బీజేపీలో చేరారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన మోపిదేవి వెంకటరమణకు మాత్రం అవకాశం దక్కలేదు. ఆయనకు ఎమ్మెల్సీ ఇస్తారని టీడీపీ వర్గాలు తెలిపాయి.ఇందులో మరో టీడీపీ రాజ్యసభ అభ్యర్థి సానా సతీష్‌పై ఇప్పుడు సర్వత్రా చర్చ జరుగుతోంది. ఆయనకు ఏ ప్రాతిపదిక రాజ్యసభ కట్టబెట్టారని టీడీపీలోని సీనియర్లే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టీడీపీలో రాజ్యసభ ఆశించిన సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, కంభంపాటి రామ్మోహన్ రావు, గల్లా జయదేవ్, దేవినేని ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, అశోక్ గజపతిరాజు, కేఈ కృష్ణమూర్తి వంటి వారికి కాదని? కొత్తగా వచ్చిన సానా సతీష్‌కు రాజ్యసభ టిక్కెట్టు ఇవ్వడంపై టీడీపీ నేతలు గరంగరంగా ఉన్నారు.మరోవైపు గత వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఓటమి చెందుతామని తెలిసి కూడా వర్ల రామయ్య వంటి సీనియర్ నేతతో నామినేషన్ వేయించారు. ఆయన ఆ ఎన్నికల్లో ఓటమి చెందారు. కానీ ఇప్పుడు ఆయనకు ఇవ్వడానికి అవకాశం వచ్చింది. కానీ ఆయన పేరు మాత్రం ఖరారు కాలేదు. ఇక సుజనా చౌదరి, టీజీ వెంకటేష్, సీఎం రమేష్ లాంటి వారు పార్టీ ఫిరాయించి? ఏకంగా రాజ్యసభలో టీడీపీ పక్షాన్ని బీజేపీలో విలీనం చేసిన సమయంలో కూడా టీడీపీ పక్షానే చివరి ఉన్న కనకమేడల రవీంద్ర కుమార్‌కు కూడా టిక్కెట్టు ఇవ్వలేదుసరిగ్గా అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయాల్లో వచ్చిన సానా సతీష్‌కు రాజ్యసభ టిక్కెట్టు వరించడం అందరూ ఆశ్చర్యానికి గురవుతున్నారు. సానా సతీష్ ఎన్నికల ముందు కాకినాడ లోక్‌సభ ఎంపీగా పోటీ చేద్దామనుకున్నారు. కాకినాడ లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారీ స్థాయిల్లో బ్యానర్లు, భారీ పోస్టర్లతో హడావుడి చేశాడు. ఆ బ్యానర్లలోనూ, పోస్టర్లలోనూ ఏ పార్టీ అని చెప్పకుండా? టీడీపీ, బీజేపీ, జనసేన మూడు పార్టీ నేతల ఫోటోలు వేసి హల్‌చల్ చేశాడు. టీడీపీ తరపున కాకినాడ ఎంపీ టిక్కెట్టు ఇద్దామనుకున్నారు. కానీ ఈ టికెట్ ను తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కు ఇచ్చారు. దీంతో సానా సతీష్ ఆ ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం నామమాత్రంగానే పని చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కాకినాడ జిల్లా, రాష్ట్రంలోనూ తన హవా కొనసాగించాడు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కు సానా సతీష్ సన్నిహితుడిగా గుర్తింపు పొందాడు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రివర్గం, నామినేటెడ్ పదవులు, టీటీడీ చైర్మన్ వంటి కీలకమైన పదవుల విషయంలో లోకేష్ మార్క్ ఉంది. పార్టీ లోపల, పార్టీకి అండదండగా ఉన్న వారి నుంచి ఎంత వ్యతిరేకత వచ్చినప్పటికీ? లోకేష్ పట్టుపడి తన అనుకునేవారికి ఆయా పదవులను వచ్చేటట్టు చేశారన్న చర్చ జోరుగా జరుగుతోంది.ఇందులో భాగంగానే టీటీడీ చైర్మన్ పదవి బీఆర్ నాయుడికి, రాజ్యసభ సానా సతీష్‌కు వచ్చాయన్న టాక్ వినిపిస్తోంది. బీఆర్ నాయుడికి టీటీడీ పదవి వచ్చినప్పుడు పార్టీలో పెద్దగా వ్యతిరేకత రాలేదు. కాకపోతే చంద్రబాబు నాయుడు సామాజిక వర్గం నుంచి కొంత మంది మాత్రమే వ్యతిరేకించారు. అందువల్లనే టీటీడీ బోర్డు నియామకం కూడా ఆలస్యంగా జరిగింది.ఇప్పుడు సానా సతీష్‌కు రాజ్యసభ టికెట్ ఇవ్వడంపై పార్టీలోనూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. ఇప్పటికే యనమల రామకృష్ణుడు పరోక్షంగా లేఖాస్త్రాం సంధించారు. అలాగే సీనియర్ నేతలు కూడా చంద్రబాబు, లోకేష్ నిర్ణయాలపై విమర్శనాత్మకంగా చర్చించుకుంటున్నారు. గతంలో సానా సతీష్‌కు వ్యతిరేకంగా మీడియాలో పెద్ద కథనాలే వచ్చాయి. అలాంటి వ్యక్తి ఎలా రాజ్యసభ అభ్యర్థిగా ఖరారయ్యారనేది హాట్ టాపిక్ గా మారింది?

# తమ్ముళ్ల గుప్పిట్లోనే మద్యం దుకాణాలు



**గుంటూరు, డిసెంబర్ 12, పెన్ పవర్:** ఏపీలో ప్రైవేట్ మద్యం దుకాణాలు వేలంలో కేటాయించి రెండు నెలలు దాటుతున్న ఇంకా పలు ప్రాంతాల్లో దుకాణాలు తెరుచుకోలేదు. ప్రతి నియోజక వర్గంలో స్థానిక నాయకులే ప్రైవేట్ మద్యం దుకాణాల్లో వ్యాపారాన్ని చేజిక్కించుకున్నారు. లాటరీలో దుకాణాలు వచ్చినా వ్యాపారాలు మాత్రం చేయనివ్వడం లేదు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం పాలసీ వివాదాస్పదంగా మారింది. అక్టోబర్ 16 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలు ప్రారంభమైనా ఇంకా పలు ప్రాంతాల్లో దుకానాలు తెరుచుకోలేదు. రాజకీయ మాటున మద్యం దుకాణాలను స్థానిక నాయకుల గుప్పెట్లోకి వెళ్లిపోయాయి. పేరుకు లాటరీలో మద్యం దుకాణాలు కేటాయింపు జరిగినా వ్యాపారాలు మాత్రం స్థానిక నాయకులే నిర్ణయిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీ రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులకు కాసులు కురిపిస్తోంది. మద్యం వ్యాపారం లాటరీల కేటాయింపులో పారదర్శకంగా జరిగినట్టు కనిపిస్తున్నా వ్యాపారాలు మాత్రం నియోజక వర్గాల వారీగా ప్రజాప్రతినిధుల అనుచరుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో ఇంకా దుకాణాలు తెరుచుకోలేదు.కర్నూలు ప్రాంతానికి చెందిన ఓ మద్యం డిస్టిలరీ కంపెనీ తరపున ఏలూరు జిల్లాలో దుకాణాలకు టెండర్లు వేశారు. లాటరీలో ఆ సంస్థకు నాలుగు దుకాణాలు దక్కాయి. రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చి తమ నియోజక వర్గంలో మద్యం వ్యాపారం చేయడమేమిటని స్థానిక నాయకుడు ఆగ్రహం వ్యక్తం చేయడంతో సీమ వ్యాపారులు వెనక్కి తగ్గారు. ఈ క్రమంలో మద్యం వ్యాపారంలో భారీ ఆదాయాన్ని ఆశించిన కొందరు వ్యక్తులు ఏలూరు జిల్లాలో లాటరీ దక్కించుకున్న కర్నూలు సంస్థతో కోట్ల రుపాయలు చెల్లించి వ్యాపార ఒప్పందాలు చేసుకున్నారువిజయవాడకు చెందిన అధికార పార్టీ నాయకుడి సిఫార్సుతో వ్యాపారం చేసేందుకు రెడీ అయ్యారు. స్థానికేతరులు ఎవ్వరు తన నియోజక వర్గంలో మద్యం వ్యాపారం చేయడానికి వీల్లేదని స్థానిక నాయకుడు తెగేసి చెప్పడంతో విజయవాడ వ్యాపారులు బిత్తర పోయారు. తమ డబ్బు తమకు ఇవ్వాలని కర్నూలు వ్యాపారుల్ని అడిగినా ఫలితం లేకపోయిందని చెబుతున్నారు. ఒప్పందాలు చేసుకునే సమయంలో ఏలూరులో ఉన్న పరిస్థితిని కర్నూలు వ్యాపారులు దాచి పెట్టడంతో డబ్బులు పెట్టిన వాళ్లు ఇరుక్కుపోయారు. లైసెన్స్‌లు వచ్చి రెండు నెలలు దాటుతున్నా ఈ వివాదం కొలిక్కి రాలేదు.ఓ మీడియా సంస్థ యజమానికి అనంతపురంలో మద్యం దుకాణాలు లాటరీలో దక్కాయి. అయితే తమ జిల్లాలో బయటి వ్యక్తులు వ్యాపారం చేయడానికి వీల్లేదని స్థానిక యువ నాయకుడు ఆదేశించడంతో ముఖ్యమైన వ్యక్తులతో సిఫార్సులు చేయించడంతో, జిల్లాలో అడుగుపెడితే తీవ్ర పర్యావసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అవతలి నుంచి హెచ్చరికలు వచ్చినట్టు సమాచారం. తమ జిల్లాలో మద్యం వ్యాపారంలో తమను నమ్ముకున్న వాళ్లే చేస్తారని తేల్చి చెప్పడంతో మౌనంగా ఉండిపోయినట్టు తెలుస్తోంది.మద్యం దుకాణాలను లాటరీలో దక్కించుకున్న వారు ఎంతటి వారైనా , రాజకీయ నేపథ్యం , అంగబలం, అర్థబలం ఉన్నా నియోజకవర్గాల్లో ఉన్న సామంత రాజుల వంటి నేతలు చెప్పినట్టే వినాల్సిన ఉంటుంది. లైసెన్స్ వచ్చిన వారు ఏ ఇబ్బందులు లేకుండా అయా ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకోవాలంటే 30శాతం వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెబుతున్నారు. కొన్ని చోట్ల 50శాతం వాటా కూడా వసూలు చేస్తున్నారు. మాట వినకపోతే ఎక్సైజ్ అధికారులతో నయానోభయానో ఒప్పిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ప్రజాప్రతినిధుల అనుచరులు, సమీప బంధువులు, వ్యక్తిగత సిబ్బంది ఈ తరహా దందాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లైసెన్సులు వచ్చినా తెరుచుకోని దుకాణాలు పెద్ద సంఖ్యలో ఉన్నట్టు తెలుస్తోంది. స్థానిక నాయకులతో రాజీ కుదిరిన తర్వాత వ్యాపారాలు చేసుకునేందుకు అనుమతిస్తున్నారు.ఏపీలో 2019-24 మధ్య మద్యం దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. మద్యం విక్రయాలతో 2024 మార్చి నాటికి రూ.36వేల కోట్లకు పైచిలుకు ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. ఖర్చులు మినహాయించగా దాదాపు రూ.30వేల కోట్లు ఖజానాకు సమకూరాయి. ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దు చేసి వాటి స్థానంలో ప్రైవేట్ దుకాణాలను ఏర్పాటు చేయడంతో పెద్ద ఎత్తున పోటీ ఏర్పడింది.ఫలితంగా ప్రతి నియోజక వర్గంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు వ్యాపారాన్ని తమ గుప్పెట్లోకి తీసుకున్నారు. మద్యం వ్యాపారం, ఇసుక విషయంలో జోక్యం చేసుకోవద్దని పదేపదే ముఖ్యమంత్రి చెబుతున్నా వాటిని నేతలు చెవికి ఎక్కించుకునే పరిస్థితులు లేవు. బెదిరింపులు, బలవంతంగా వాటాలు లాక్కోవడం వంటివి ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఒప్పందాలు కుదిరిన చోట మాత్రమే వ్యాపారాలు సజావుగా సాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

# లెక్క తేలని 90 లక్షల విలువైన బియ్యం

**విజయవాడ, డిసెంబర్ 12, పెన్ పవర్:** మాజీ మంత్రి పేర్నినానిపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమయింది. నాని నిర్వహిస్తున్న గోడౌన్ లో రేషన్ బియ్యం గల్లంతు కావడంపై ఈ కేసు నమోదయింది. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అద్దెకు తీసుకున్న ఈ గోడౌన్ నుంచి 90 లక్షల రూపాయల విలువైన రేషన్ బియ్యం లెక్కలు తేలలేదు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని పౌరసరఫరాల సంస్థ ఎండీ జిలానీ ఆదేశించారు. బియ్యం గల్లంతు అయిన విషయంలో నానిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. నాని 1.80 కోట్ల రూపాయలు జరిమానా చెల్లించడంతో పాటు క్రిమినల్ కేసులను ఎదుర్కొనాల్సి వస్తుందని అధికారులు తెలిపారు. మచిలీపట్నంలో నానికి చెందిన గోదాములో గత ప్రభుత్వ హయాంలో పౌర సరఫరాల శాఖ అద్దెకు తీసుకుని అందులో బియ్యాన్ని ఉంచారు.నానిపై ఆగ్రహంతో… 2020లో అద్దెకు తీసుకున్న పౌర సరఫరాల శాఖ బస్తాకు ఐదు రూపాయలు చెల్లిస్తుంది. అయితే దాదాపు 90 లక్షల విలువైన బియ్యం మాయం కావడంపై పేర్ని నానిపై క్రిమినల్ కేసులు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. నాని ఏ విషయంలో దొరుకుతారా? అని ఎదురు చూస్తున్న కూటమి సర్కార్ కు బియ్యం మాయమవ్వడం అనువుగా లభించిందని చెబుతున్నారు. నానిపై టీడీపీ నేతలు ఎప్పటి నుంచో గుర్రుగా ఉన్నారు. వైసీపీ నుంచి అధికార ప్రతినిధిగా కాకపోయినా మాజీ మంత్రి గా ఆయన చేసే విమర్శలు నేరుగా చంద్రబాబు, లోకేష్ లతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను కూడా సూటిగా తగులుతున్నాయి. ప్రతిరోజూ మీడియా సమావేశం పెట్టి అధికార పార్టీపై విమర్శలు చేయడం కూడా కూటమి సర్కార్ కు మింగుడు పడలేదు. జనసేన కార్యకర్తలు పలుమార్లు మచిలీపట్నంలోని ఆయన ఇంటిపై దాడికి యత్నించారు. ధర్నాకు దిగారు. అలాంటి నాని పై ఇప్పుడు క్రిమినల్ కేసును నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పౌరసరఫరాల శాఖ ఎండీ ఫిర్యాదుతో ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయడమే కాకుండా భారీగా జరిమానా కూడా వసూలు చేయాలని నిశ్చయించింది. దీంతో పాటు నానికి చెందిన గోడౌన్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నామని పౌర సరఫరాల శాఖ అధికారులు తె?పారు.

## 16 నుంచి ధనర్మాసం.... సుప్రభాత సేవకు బదులు తిరుప్పావై



**తిరుమల, డిసెంబర్ 12, పెన్ పవర్:** తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం ముఖ్యమైన అప్డేట్ ఇచ్చింది. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబరు 16వ తేదీన ప్రారంభం కానున్నట్లు తెలిపింది. ఆరోజు ఉదయం 6.57 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభమవుతాయని పేర్కొంది.ధనుర్మాస ఘడియాల నేపథ్యంలో డిసెంబరు 17వ తేదీ నుంచి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారని టీటీడీ తాజా ప్రకటనలో వెల్లడించింది.. కాగా జనవరి 14న ధనుర్మాస ఘడియలు ముగియనున్నాయి.ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహిస్తారు. బిల్వ పత్రాలతో సహస్ర నామార్చన చేస్తారు. శ్రీవిల్లి పుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష నైవేద్యాలుగా దోశ, బెల్లం దోశ, సుండలు, సీరా, పొంగల్ వంటి ప్రసాదాలను నివేదిస్తారని టీటీడీ తెలిపింది.పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. కావున ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.12 మంది ఆళ్వార్లలో శ్రీ ఆండాళ్(గోదాదేవి) ఒకరు. ఈమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామివారిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు.ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావై ఒక భాగం. తమిళ సాహిత్యంలో దీనికి విశేష ప్రాచుర్యం ఉంది. శ్రీవారి ఆలయంలో నెల రోజులపాటు జరిగే తిరుప్పావై పారాయణంలో రోజుకు ఒకటి వంతున అర్చకులు నివేదిస్తారు. ఈ సందర్భంలో సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

**12న తిరుమలలో చక్రతీర్థ ముక్కోటి:**

తిరుమలలో జరిగే ఉత్సవాల్లో అత్యంత ప్రముఖమైన చక్రతీర్థ ముక్కోటి ఈనెల 12వ తేదీన ఘనంగా జరుగనుంది. పౌరాణిక నేపథ్యంలో తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వెలసివున్న శేషగిరులమీద దక్షిణభాగంలో కొన్ని మైళ్ల దూరంలో మహా పవిత్రతీర్థమగు చక్ర తీర్థం వెలసివుంది. ప్రతి ఏడాది కార్తీక మాసం శుద్ధద్వాదశినాడు ఈ చక్రతీర్థ ముక్కోటి తిరుమలలో జరుగుతుంది.ఆరోజున స్వామివారికి ప్రాతఃకాల, మధ్యాహ్న ఆరాధనలు పూర్తి చేశారు. ఆ తరువాత అర్చకులు, పరిచారకులు, ఉద్యోగులు, భక్తులు, యాత్రికులు మంగళవాయద్యాలతో స్వామివారు ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థానికి వెళతారు. చక్రతీర్థంలో వెలసివున్న శ్రీ చక్రత్తాళ్వారు వారికి, నరసింహస్వామివారికి, ఆంజనేయస్వామివారికి అభిషేకం, పుష్పాలంకారం, ఆరాధన చేస్తారు. హారతి నివేదించిన అనంతరం తిరిగి శ్రీవారి ఆలయానికి చేరుకుంటారు.వరాహ పూరాణ నేపథ్యంలో తిరుమలలోని శేషగిరులలో వెలసివున్న 66కోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్యమైనవిగా చెప్పబడే సప్త తీర్థాలలో చక్రతీర్థము కూడా ఒకటిగా భాసిల్లుతోంది.

## ద్యోగుల డ్రెస్సుపై నేమ్ బోర్డు

**తిరుమల, డిసెంబర్ 12, పెన్ పవర్:** తిరుమలకు వెళ్తున్నారా.. అయితే ఈ కొత్త రూల్ గురించి తెలుసుకోండి. శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అన్ని చర్యలు చేపడుతున్న టీటీడీ మరో కొత్త రూల్ ప్రవేశపెట్టింది. ఈ రూల్ తో భక్తులకు మెరుగైన సేవలు అందించడమే టీటీడీ లక్ష్యంగా కనిపిస్తోంది. టీటీడీ చైర్మన్ గా నియమితులైన బీఆర్ నాయుడు మరో కొత్త రూల్ ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. ఇంతకు ఆ రూల్ ఏమిటి? అసలు ఈ రూల్ తో భక్తులకు ఏమేర మంచి చేకూరనుందో తెలుసుకుందాం.

కలియుగ వైకుంఠం శ్రీ శ్రీనివాసుడి దర్శనార్థం దేశ విదేశాల నుండి తిరుమలకు భక్తులు వస్తుంటారు. అటువంటి భక్తులు ప్రధాన ఎదుర్కొంటున్న సమస్యలపై టీటీడీ కొత్త చైర్మన్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో కొత్త రూల్ ప్రవేశపెడుతున్నట్లు స్వయంగా చైర్మన్ వెల్లడించారు. కొందరు టీటీడీ ఉద్యోగులు భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తించే ఉద్యోగులపై చర్యలకు వెనుకాడబోనని చైర్మన్ తెలిపారు.భక్తులకు అసౌకర్యం కలిగించే టీటీడీ ఉద్యోగులను గుర్తు పట్టేందుకు ఉద్యోగుల దుస్తులపై త్వరలోనే నేమ్ బ్యాడ్జ్ ఏర్పాటు చేయాలని టీటీడీ భావిస్తోంది. ఎందుకంటే కొందరు ఉద్యోగులు భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, అటువంటి వారిని గుర్తించేందుకు టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేమ్ బ్యాడ్జ్ ఇవ్వడం ద్వారా భక్తుల పట్ల అమర్యాదగా వ్యవహరించిన వారిని గుర్తించే అవకాశం ఉంటుంది.శ్రీనివాసుని దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల పట్ల బాధ్యతాయుతంగా, అంకితభావంతో టీటీడీ ఉద్యోగులు ప్రవర్తించేందుకు ఈ బ్యాడ్జ్ విధానం ఉపయోగకరంగా ఉంటుందని టీటీడీ పాలకమండలి భావిస్తోంది. టీటీడీ అన్ని విభాగాల్లో పనిచేసే ప్రతీ ఉద్యోగికి ఈ నేమ్ బ్యాడ్జ్ త్వరలోనే ఇచ్చేందుకు టీటీడీ ప్రయత్నం చేస్తోంది.ఈ రూల్ అమల్లోకి వస్తే, ఎవరైనా టీటీడీ ఉద్యోగి అమర్యాదగా ప్రవర్తిస్తే, మీరు ఆ నేమ్ బ్యాడ్జీ ద్వారా అతని వివరాలతో నేరుగా టీటీడీకి ఫిర్యాదు చేయవచ్చు. ఈ పద్ధతి ద్వారా భక్తులకు మెరుగైన సేవలను టీటీడీ ఉద్యోగులు కూడా అందించే వీలుంటుంది. అందుకే తిరుమలలో కొత్తగా అమలయ్యే ఈ రూల్ గురించి మీరు తెలుసుకోవాల్సిందే.

## కారు దగ్ధం మావోయిస్టుల పని కాదు. కలప స్మగ్లర్ల పని

**అల్లూరి పెన్ పవర్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని సరివేల గ్రామం వద్ద మంగళవారం తెల్లవారుజామున కారు ధగ్ధం అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ కేసు మలుపు తిరిగింది.ఎటపాక గ్రామానికి చెందిన కార్పెంటర్ గుంటుపల్లి మనోజ్, గణేష్ అనే వ్యక్తులు నెల్లిపాక నుండి కారు (ఏ పి 20 ఏ ఈ 5258)ని తీసుకుని చింతూరు మండలం లోని పేగ గ్రామం లో టేకు కలప కోసం వెళ్లి సుమారు 5 దుంగలను వేసుకొని తిరుగు ప్రయాణం లో సరివేల గ్రామం దాటిన తర్వాత కారుని ఆపారు. దానిలో సీసాల్లో వున్న పెట్రోల్ లీకు అయ్యి బగ్గుమని మంటలు లే?చి వాహనం ధగ్ధం అయింది. ఈ ప్రమాదం లో కలప స్మగ్లర్ కు కూడా గాయాలైనట్టు తెలిసింది. దగ్ధమైన కారు చాసిస్ నెంబర్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. విషయం గురించి చింతూర్ సిఐ దుర్గప్రసాద్ ను వివరణ కోరగా కారు దగ్ధం చేసింది మావోయిస్టులు కాదని ఇంకా దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని అన్నారు.


# టీ20 ఫార్మాట్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ..?

- వచ్చే ఏడాది పాకిస్థాన్‌లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ
- దాయాది దేశంలో పర్యటించేది లేదన్న బీసీసీఐ
- పీసీబీ ముందు ఐసీసీ హైబ్రిడ్ మోడల్ ప్రతిపాదన
- ఇప్పటికీ తన వైఖరిని అధికారికంగా ప్రకటించని పాక్
- ఈ నేపథ్యంలో టోర్నీ కోసం ఇప్పటికే భారీగా డబ్బు వెచ్చించిన బ్రాడ్‌కాస్టర్ల ఆందోళన
- తెరపైకి వన్డే ఫార్మాట్ బదులు టీ20 ఫార్మాట్



**హైదరాబాద్ పెన్ పవర్:** వచ్చే ఏడాది పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ విషయంలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. దాయాది దేశానికి తమ జట్టును పంపించేది లేదని ఇప్పటికే బీసీసీఐ తేల్చి చెప్పింది. దాంతో భారత్ లేకుండా టోర్నీ నిర్వహించడం కష్టం కనుక ఐసీసీ హైబ్రిడ్ మోడల్ ప్రతిపాదనను పీసీబీ ముందు ఉంచింది. అయితే, ఈ విషయంలో పాక్ తన వైఖరిని స్పష్టంగా చెప్పడం లేదు. దీంతో టోర్నమెంట్ షెడ్యూల్ విడుదల వాయిదా పడుతూ వస్తోంది. ఇక టోర్నీ ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 తేదీల మధ్య జరిగే అవకాశం ఉంది. దీంతో ఇంకో 75 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో టోర్నమెంట్ కోసం ఇప్పటికే భారీగా డబ్బు వెచ్చించిన బ్రాడ్‌కాస్టర్లు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికీ షెడ్యూల్ ఖరారు కాకపోవడంతో మార్కెటింగ్ చేసుకోలేకపోతున్నామని వారు వాపోతున్నారు. ఈ నేపథ్యంలోనే షెడ్యూల్ త్వరగా ఖరారు చేయాలని ఐసీసీపై ఒత్తిడి పెరుగుతోంది. ఇక షెడ్యూల్ ప్రకటన మరింత ఆలస్యమైతే టోర్నీలో భారీ మార్పు జరిగే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. టోర్నీని ముందు అనుకున్నట్లు 50 ఓవర్ల ఫార్మాట్‌లో కాకుండా టీ20 ఫార్మాట్‌లో నిర్వహించే అవకాశం ఉందట. వన్డే ఫార్మాట్‌లో కాకుండా టీ20 ఫార్మాట్‌లో అయితే నష్టం వాటిల్లకుండా ఉంటుందని ప్రసారకర్తలు, కొంతమంది వాటాదారులు ఈ ప్రతిపాదనను తెరపైకి తీసుకొస్తున్నారని సమాచారం. "టోర్నీ నిర్వహణపై అనిశ్చితి ఇలాగే కొనసాగితే టీ20 ఫార్మాట్‌లో మార్చాలని కొంతమంది వాటాదారులు కోరే అవకాశం ఉంది. 50 ఓవర్ల ఫార్మాట్‌కు రానురాను ఆదరణ తగ్గిపోతుండటంతో టోర్నమెంట్‌ను టీ20 ఫార్మాట్‌లోకి మార్చితే వేగంగా, సులభంగా మార్కెటింగ్ చేసుకోవచ్చు" అని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై ఐసీసీ కూడా పునరాలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

# ముంబై జట్టులో సూర్య లాంటి మరొకడు.. ఎవరీ సూర్యంష్ షెడ్గే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** పృథ్వీ షా, అజింక్యా రహానే, శ్రేయాస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే వంటి హేమాహెమీలున్న ముంబై జట్టులో 21 ఏళ్ల కుర్ర క్రికెటర్ పేరు బాగా వినపడుతోంది. మ్యాచ్ చివరలో అతను ఆడుతున్న గొప్ప గొప్ప ఇన్నింగ్స్‌లే అందుకు కారణం. భారత టీ20 స్పెషలిస్ట్ సూర్య క్రీజులో కుదురుకుంటే ఎలాంటి విధ్వంసం సృష్టిస్తాడో.. 21 ఏళ్ల బుడతడు సైతం అటువంటి విధ్వంసమే సృష్టిస్తున్నాడు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో 21 ఏళ్ల సూర్యంష్ షెడ్గే మంచి ప్రదర్శన కనపరుస్తున్నాడు. ఆంధ్రపై 8 బంతుల్లో 30 పరుగులు చేసి పాయింట్ల పట్టికలో ముంబైని అగ్రస్థానంలో నిలిపిన షెడ్గే.. బుధవారం విదర్భతో జరిగిన పోరులో 12 బంతుల్లో 36 పరుగులు చేసి జట్టును సెమీ–ఫైనల్ చేర్చాడు. విదర్భపై 224 పరుగుల ఛేదనలో షెడ్గే ఆడిన ఇన్నింగ్స్ చాలా గొప్పది. మ్యాచ్ చేజారింది అనుకున్న సమయంలో అద్భుతం చేశాడు. విజయానికి చివరి నాలుగు ఓవర్లలో 62 పరుగులు అవసరం కాగా.. మరో నాలుగు బంతులు మిగిలివుండగానే మ్యాచ్ ముగించాడు. దాంతో, షెడ్గే సెలెక్టర్ల దృష్టిలో పడ్డాడు.

**ఐపీఎల్ వేలంలో రూ.30 లక్షలు**

గత నెలలో జెడ్డా వేదికగా జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో సూర్యాంశ్ షెడ్గేను పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేసింది. రూ. 30 లక్షల బేస్ ధరకు అతన్ని సొంతం చేసుకుంది.

# మహిళల అండర్ 19 టీ20 ప్రపంచ కప్.. ఐర్లాండ్ జట్టు ప్రకటన






**హైదరాబాద్ పెన్ పవర్:** వచ్చే ఏడాది జనవరిలో మలేషియా వేదికగా మహిళల అండర్ 19 టీ20 ప్రపంచ కప్ జరగనుంది. మొత్తం 16 జట్లు టైటిల్ కోసం తలపడుతుండగా.. ఈ పదహారింటిని నాలుగు గ్రూపులుగా విభజించారు. ఆతిథ్య మలేషియాతో కలిసి భారత మహిళల జట్టు గ్రూప్– 'ఏ'లో ఉంది. ఈ మెగా టోర్నీలో పాల్గొనే ఆయా దేశాలు ఒక్కొక్కటిగా తమ జట్లను ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే ఇంగ్లండ్, ఆస్ట్రేలియా తమ స్క్వాడ్ ప్రకటించగా.. తాజాగా ఐరిష్ క్రికెట్ బోర్డు తమ జట్టును ప్రకటించింది. 15 మంది సభ్యులు గల బలమైన జట్టును ఐరిష్ బోర్డు ఎంపిక చేసింది. కెప్టెన్‌గా అమీ హంటర్ ని నియమించిన సెలెక్టర్లు.. ఆమెకు డిప్యూటీగా నియామ్ మాక్‌నల్టీని ఎంపిక చేశారు. అమీ హంటర్ (కెప్టెన్), అబ్బి హారిసన్, జెన్నిఫర్ జాక్సన్, నియామ్ మాక్‌నల్టీ (వైస్–కెప్టెన్), ఐమీ మాగ్వైర్, లారా మెక్‌బ్రైడ్, కియా మెక్‌కార్ట్నీ, ఎల్లీ మెక్‌గీ, జూలీ మెక్‌నల్లీ, లూసీ సార్జెంట్, మిల్లీ స్పెన్స్, అన్నాబెల్ స్క్వైర్స్, ఆలిస్ టెక్టర్, ఆలిస్ వాల్ష్.

**ట్రావెలింగ్ రిజర్వ్ ప్లేయర్: రెబెక్కా లోవ్.**

2025, జనవరి 18 నుండి మహిళల అండర్ 19 టీ20 ప్రపంచ కప్ ప్రారంభం కానుంది. గతేడాది దక్షిణాఫ్రికా వేదికగా జరిగిన ప్రారంభ ఎడిషన్‌లో భారత జట్టు డిఫెండింగ్ ఛాంపియన్‌గా నిలిచింది.

# శ్రీదేవి చిన్న కూతురు బికినీ దుమారం

ఈ లుక్‌లో కృతి శెట్టి ఫ్యాషన్ ఐకాన్



**హైదరాబాద్ పెన్ పవర్:** అతిలోక సుందరి శ్రీదేవి కుమార్తెల హవా ఆ లెవల్లో ఉంది. జాన్వీ కపూర్ ఇప్పటికే కథానాయికగా చెప్పుకోదగ్గ స్థాయికి ఎదిగేసింది. ఇంకా పెద్ద స్టార్ గా ఎదగాలనుకుంటోంది. మరోవైపు శ్రీదేవి రెండో కుమర్తె ఖుషీ కపూర్ తన అదృష్టాన్ని పరీక్షించుకునే పనిలో ఉంది. వరుసగా రెండు సినిమాల్లో నటిస్తోంది ఈ బ్యూటీ. అక్కా చెల్లెళ్ల గ్లామర్ ట్రీట్ గురించి బోయ్స్‌లో ఎక్కువగా చర్చ సాగుతోంది. దీనికి కారణం సోషల్ మీడియాల్లో ఈ భామలు షేర్ చేస్తున్న వరుస ఫోటోషూట్లు. బికినీలు, స్విమ్ సూట్ లు.. టాప్ లెస్ ఫోజులతో కపూర్ గాళ్స్ దుమ్ము లేపుతున్నారు. ముఖ్యంగా అక్క జాన్వీని మించి ఖుషీ కపూర్ ఇటీవల చెలరేగిపోతోంది. తాజాగా ఖుషీ తన స్నేహితులతో కలిసి బీచ్ వెకేషన్ ని ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు వీడియోలు ఇంటర్నెట్ లోకి వచ్చాయి. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఖుషీ ఆరెంజ్ కలర్ బికినీలో టూ హాలిగా కనిపిస్తోంది. మరోవైపు స్నేహితులతో చిల్ చేయడంలోను ఖుషీ ఎక్కడా తగ్గడం లేదు. ప్రస్తుతం ఈ స్నేహితుల గుంపు రచ్చకు సంబంధించిన ఫోటోలతో పాటు ఖుషి స్పెషల్ బికినీ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. సంధ్యా సమయాన ఖుషీ ఆరెంజ్ బికినీలో సముద్ర స్నానాలకు రెడీ అవుతోంది. అదే సమయంలో అందమైన నవ్వుతో కవ్విస్తోంది. ఖుషీ కపూర్ ది ఆర్చీస్ సిరీస్ తర్వాత పెద్ద తెర ఆరంగేట్రానికి రెడీ అవుతోంది. అమీర్ ఖాన్ కుమారుడితో ఓ సినిమా, సైఫ్ ఖాన్ కుమారుడితో ఓ సినిమా చేస్తోంది. కానీ ఈ చిత్రాలు ఇంకా విడుదలకు రావాల్సి ఉంది. నందమూరి నటవారసుడు మోక్షజ్ఞ సరసనా ఖుషి నటించే వీలుందని కథనాలొచ్చాయి. కానీ దీనికి అధికారిక సమాచారం లేదు. ఖుషీ కెరీర్ ని షేపప్ చేసేందుకు బోనీకపూర్, జాన్వీ కపూర్ తమవంతు సహాయసహకారాలు అందిస్తున్నారు.





యోగితా బిహానీ కలర్ పాలెట్ మంత్రముగ్దుల ను చేస్తుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com